

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 92 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 23, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# చైతన్య విద్యాసంస్థలపై.. చర్యలేవి ?



WRIT PETITION UNDER ARTICLE 226 OF THE CONSTITUTION OF INDIA

IN THE HIGH COURT OF TELANGANA AT HYDERABAD

Writ Petition No. __ of 2025

IN THE MATTER OF:-

Ramesh Babu Rekulapelli...PETITIONER

VERSUS

The State of Telangana & ORS. ...RESPONDENTS

MEMO OF PARTIES :

Ramesh Babu Rekulapelli,
Advocate,
H.No: 13 – 1 – 130 / 1, Rekulapelliwada,
Matwada, Warangal
Hyderabad, Telangana - 506002
... Petitioner

Versus

1. Sri Rahul Singh, IAS.,
Chairman,
Shiksha Kendra, 2, Community Centre,
Preet Vihar, Delhi – 110092.
......... Respondent No.1

2. Sh. Himanshu Gupta, IAS, Secretary & Affiliation Head, The Central Board of Secondary Education,

విద్యా వ్యాపారానికి చైతన్య పెట్టింది పేరు

విద్యార్థులను ప్రజలను మోసం చేస్తున్నారు

విద్యా సంస్థల పేరున దోచుకుంటున్న సొమ్మును లెక్కల రూపంలో చూపించాలి

సీబీఎస్ఇ పాఠ్యాంకణాలకు బదులు రాష్ట్ర సిలబస్ నడిపిస్తున్నారు

విద్యాసంస్థల పరిరక్షణ పేరున విద్యార్థులను పచ్చిగా మోసగిస్తున్నారు

గతంలో చర్యలు ఆదేశించిన అధికారులు తోక ముడుసుకు కూర్చున్నారు

పలుకుబడి పైసా వ్యాపారమే చర్యలను ఆపుతుందా

చైతన్య విద్యాసంస్థలపై చర్యలకు అడ్డుపడుతున్న అధికారులు నాయకులు ఎవరు

పరిమితులకు మించి ఫీజులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారు

వేల కోట్ల వ్యాపారానికి కేంద్రంగా మారిన శ్రీ చైతన్య విద్యాలయం

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్(జై భీమ్ డెస్క్)

శ్రీచైతన్య విద్యాసంస్థల ఆగడాలు పెట్రేగిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వ నియమాలకు కట్టుబడి నడుపుకునే ఆస్కారం ఉంటుందన్నారు. కానీ శ్రీ చైతన్య విద్యాసంస్థల నడుపుదల దానికి పూర్తి భిన్నంగా కొనసాగుతుందని తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రభుత్వం నియమించిన ఫీజులకు మూడు నుండి నాలుగు రేట్లు పెంచుకొని విద్యార్థుల దగ్గర ముక్కుపిండి మరీ... ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అప్లికేషన్స్ నియమ నిబంధనలలో సిబిఎస్ఇ పాఠ్యాంకణాలను అనుసరిస్తున్నట్లు అనుమతులు పొందుకొని రాష్ట్ర సిలబస్ కొనసాగిస్తూ సెంట్రల్ లెవెల్ ఫీజులను వసూలు చేస్తుండడం విద్యాసంస్థలకే కాకుండా విద్యా వ్యవస్థ కూడా పూర్తి విరుద్ధమన్నారు. ప్రజల

- మిగతా 5లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షునిగా డాక్టర్ బరిగెల శివ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధకునికి అరుదైన గౌరవం

17 రాష్ట్రాలకు గాను ఎడిటర్స్ అధ్యక్షులను నియమించారు

తెలంగాణ యువకుడు జై భీమ్ సంస్థల ఎడిటర్

డాక్టర్ బరిగెల శివను అధ్యక్షునిగా నియమించారు

అల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి బాధ్యతను పెంచింది

ప్రజాసేవకు, పత్రికా,మీడియా రంగంలో మరింత చేరువచేసింది



5

All India Sampadak Sangh

## ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి

సీఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కులగణన విషయంలో భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోదీకి కులగణన ఇష్టం లేదు కాబట్టే రాష్ట్రంలో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వద్దని అంటున్నారని సీఎం ధ్వజమెత్తారు. బీసీ కులగణనపై ప్రతిపక్షాల నుంచి పలు సందేహాలు వ్యక్తమవుతున్న

- మిగతా 3లో..



## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది

రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వివరాలు 5లో



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సంపాదకీయం

# నిబంధనల మేరకు చట్టబద్ధత శ్రేష్ఠం

అనాథలకు 'దత్తత' ఓ వరం. తెగిన గాలిపటంలా పయనిస్తున్న జీవితానికి ఆసరా దొరకడం పునర్జన్మగా భావించాలి. పెంచే తల్లిదండ్రులను పొందే అవకాశం కలగడం పిల్లలకు అంతకంటే కావల్సిందేముంటుంది. అలాగే పిల్లల కోసం తపించే తల్లిదండ్రులకు అదొక కల. సంవత్సరాలుగా వేధిస్తున్న సంతానలేమి, అమ్మ పిలుపుకోసం ఆరాటం వెరసి కుటుంబ సంరక్షణలో లేని అనాథలకు కొత్తజీవితం అందివస్తుంది. అయితే ఈ దత్తత పెద్ద ప్రహసనంగా మారింది. దత్తత ప్రక్రియకు కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (సిఏఆర్ఏ కారా) పర్యవేక్షణలో నడుస్తోంది. వీటి నియమ నిబంధనలు చాలా మంది దంపతులకు ఆటంకంగా మారాయి. నిబంధనలు పాటించకుండా చిన్నారులను దత్తత పొందడం నేరం చేయడమవుతుంది. తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిబంధనలు సులభతరం చేసింది. దత్తతకు ఎంపికకాని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతున్నారు. దేశీయంగా గుర్తింపు పొందిన సంరక్షణ కేంద్రాల్లో సుమారు 66 వేల మంది పిల్లలు ఉన్నారు. అనాథ పిల్లలు, తప్పిపోయిన వారిని వెంటనే దత్తత ఇవ్వడానికి వీల్లేదు. ఆ పిల్లల అసలు తల్లిదండ్రుల కోసం వెతికి వారు దొరకనప్పుడు మాత్రమే దత్తతకు అర్హులవుతారు. దత్తత ప్రక్రియ నాలుగు నెలల్లో పూర్తి కావాలి. కానీ, అధికారుల అలసత్వం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒక్కోసారి మూడు నాలుగేళ్ల కాలం పడుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో 3,010 మంది పిల్లలను దేశీయంగా, 431 మందిని విదేశీయులకు దత్తత కల్పించారు. గత అక్టోబరు నాటికి, మన దేశంలో 2,146 మంది పిల్లల దత్తతకు అనుమతి ఉంది. మరో 30 వేల మందికి పైగా దత్తత కోసం ఎదురు చూస్తున్నారు.

దేశవ్యాప్తంగా చూస్తే తెలంగాణ నుంచి దత్తత సంఖ్య ఎక్కువగా ఉంటోంది. గడిచిన రెండేళ్లలో దేశీయ దత్తతలో తెలంగాణ రాష్ట్రం ఏడవ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే విదేశీయులు తీసుకునే దత్తతలో రెండేళ్లుగా తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన దంపతులు దత్తత తీసుకున్న చిన్నారుల యోగక్షేమాలను శిశు సంక్షేమ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారు.

హిందూ దత్తత చట్టం 1956 ప్రకారం హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు దత్తత తీసుకోవచ్చు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా దత్తత ప్రక్రియ పూర్తిచేసి, అనంతరం కోర్టు ద్వారా ఆమోదం పొందవచ్చు. ఇలాంటి దత్తతలో ప్రభుత్వ నిఘా ఉండదు. సాధారణంగా బంధువులు లేదా స్నేహితుల పిల్లలను ఈ పద్ధతిలో దత్తత తీసుకుంటారు. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం 2015 దత్తతకు సంబంధించిన విషయాలను మరింత వివరంగా తెలియజేసింది. అన్ని మతాలకు వర్తించేలా రూపొందించిన ఈ చట్టం ప్రకారం కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (కారా) నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తాజాగా సులభతరం చేసిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన ఆరేళ్లకు పైబడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సులభతరం చేసింది. ఆరేళ్ల వయసులోపు చిన్నారులు సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతారు. ఆరేళ్ల వయసు దాటిన చిన్నారులు సంరక్షణ కేంద్రాల నుంచి బయటకువచ్చి కుటుంబ వాతావరణంలో పెరిగేందుకు వీలుగా నూతన మార్గదర్శకాలు అందుబాటులోకి వచ్చాయి. రెండేళ్ల పాటు తాత్కాలిక సంరక్షణ కల్పించిన కుటుంబాలు, దంపతులు ముందుకు వస్తే వారికే పిల్లలను దత్తతకు ఇచ్చేలా 'ఆదర్శ ఫాస్టర్‌కేర్ నిబంధనలు 2024'ను రూపొందించింది. ఫాస్టర్‌కేర్ కోసం ముందుకు వచ్చే దంపతులు, కుటుంబాలు శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అర్హులై ఉండాలి. ఆరేళ్ల నుంచి పన్నెండేళ్లలోపు చిన్నారులను సంరక్షణలోకి తీసుకోవాలనుకున్న దంపతులిద్దరి వయసు కలిపితే 70 ఏళ్ల నుంచి 110 ఏళ్ల మధ్య ఉండాలి.

సింగిల్ పేరెంట్ అయితే 35 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. 12 నుంచి 18 ఏళ్లలోపు చిన్నారులను దత్తత తీసుకోవాలనుకున్నా ఇవే వయో నిబంధనలు వర్తిస్తాయి. సింగిల్ పేరెంట్ పురుషుడు ఉన్నట్లయితే ఆడపిల్లను తాత్కాలిక సంరక్షణకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరు. తాత్కాలిక సంరక్షణ సమయంలో పిల్లలపై వివక్ష చూపినా, సంరక్షణ సరిగా లేకున్నా ఆ దత్తతను రద్దు చేస్తారు. ప్రతి ఏటా సమీక్షించి సంతృప్తికరంగా ఉంటే 18 ఏళ్ల వరకు పొడిగిస్తారు. తాత్కాలిక సంరక్షణ పూర్తయిన తర్వాత శాశ్వత దత్తత కోరుకుంటే నిబంధనల ప్రకారం అనుమతినిస్తారు. సంతాన లేమి సమస్య కారణంగా దత్తతకు డిమాండ్ పెరుగుతోంది. చిన్నారులు తక్కువగా ఉండడం, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో రెండేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఎదురు చూడాల్సి వస్తోంది. ఇక దత్తత తీసుకుంటున్న దంపతుల్లో ఎక్కువ శాతం మంది ఆడపిల్లలను కోరుకుంటున్నారు. మగపిల్లల కన్నా ఆడపిల్లలే ముద్దు అని, వారు ఉంటే ఇల్లంతా పండగే అని, చివరి క్షణాల్లో ప్రేమగా చూసుకునేది ఆడపిల్లలేనని విశ్వసిస్తున్నారు. అందుకే రాష్ట్రం నుంచి జరుగుతున్న దత్తత ప్రక్రియలో ఆడపిల్లల సంఖ్యనే ఎక్కువగా ఉంటోంది. నాలుగేళ్లలో 798 మంది చిన్నారులు మన దేశంతో పాటు విదేశాలకు దత్తతకు వెళ్తే, అందులో 527 మంది ఆడపిల్లలే. ఎక్కువ కాలం వేచి ఉండలేని కొంతమంది అక్రమ మార్గాల్లో 'దత్తత' పేరుతో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. కారా నిబంధనల మేరకు దత్తత పొందకుండా ఇతర మార్గాల్లో బిడ్డను దక్కించుకుంటే చిక్కులు తప్పవు. కొన్నేళ్లపాటు మమకారంతో పెంచుకున్న ఆ బిడ్డ వారికి కాకుండాపోతుంది. ఢిల్లీ, పుణెలతో పాటు పలు రాష్ట్రాల నుంచి చిన్న పిల్లలను తీసుకొచ్చి తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలు జరిపారు. ఇది తప్పా ఒప్పా అని ఆలోచించని ఎంతో మంది మధ్యతరగతికి చెందిన దంపతులు మమకారంతో బిడ్డలను కొనుగోలు చేశారు. కొందరైతే ఏళ్ల తరబడి సొంత బిడ్డకన్నా ఎక్కువగా పెంచుకుంటూ, వారిపైనే గంపెడు ఆశలు పెట్టుకున్నారు. స్టింగ్ ఆపరేషన్‌లో పిల్లల అక్రమ రవాణా గుట్టురట్టు కాగానే చట్టబద్ధంగా దత్తత పొందని పిల్లలను గుర్తించారు. ఆ బిడ్డలను అదుపులోకి తీసుకొని శిశుసంక్షేమ గృహాలకు తరలించిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. దత్తత ప్రక్రియలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, వీటిని అధిగమించి నిబంధనల మేరకు పిల్లలను దత్తత తీసుకోవడం ఉత్తమమైన మార్గం. పిల్లలను అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరం. పిల్లలను కొనుగోలు చేసిన దంపతులపై కూడా సిఆర్‌పిసి, జువెనైల్ జస్టిస్ చట్టాల కింద కేసులు నమోదు చేస్తారు. పిల్లలను అంగట్లో సరుకుల్లా అమ్ముతున్న ముఠాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

## విద్య, పరిశోధన రంగానికి చేయూత

భారత ప్రభుత్వం ప్రారంభించిన 'ఒన్ నేషన్- వన్ సబ్‌స్క్రిప్షన్' (ఒఎన్‌ఒఎస్) పథకం అనేది. విద్యా పరిశోధనా రంగాన్ని ప్రజాస్వామ్యీకరణకు ఉపయోగపడే గొప్ప సాధనా సంపత్తి. ఇది దేశంలో జ్ఞాన సమగ్రతకు, నూతన పరిశోధనా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడానికి ఒక మైలురాయిగా చరిత్ర లో నిలిచిపోతుంది. ఈ పథకం ద్వారా దేశంలోని విద్యార్థులు, పరిశోధకులు, ఫ్యాకల్టీ సభ్యులు అంతర్జాతీయ స్థాయిలోని అకాడమిక్ జర్నల్స్‌ను ఇతర పరిశోధనా వనరులను ఏకీకృతంగా అందుకోవడానికి అవకాశం కల్పించబడింది. ఈ పథకం 2025 జనవరి 1న ప్రారంభించబడింది. ఇది భారతదేశ పరిశోధనా నేపథ్యాన్ని గణనీయంగా మార్చివేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే, అన్ని విద్యా సంస్థలకు, అలాగే పరిశోధనా కేంద్రాలకు అత్యధిక నాణ్యత గల పరిశోధనా వనరులను అందించడం. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సంస్థలకు కూడా ప్రపంచస్థాయిలోని పరిశోధనా వనరుల లభ్యత కల్పించడం ద్వారా, జ్ఞాన సముపార్జనా అంతరాలను తొలగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఇది ఒకేసారి అనేక సంస్థలకు సమాచార వితరణకు సమాన అవకాశాలను అందిస్తుంది. ఈ సంస్థ ద్వారా అతి తక్కువ ఖర్చుతో, అత్యధిక జ్ఞాన సముపార్జనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు అవసరమైన అనంత సమాచారం వివిధ వనరుల ద్వారా లభిస్తుంది. వివిధ శాఖల్లో పరిశోధనలు సమాంతరంగా జరుపుకోవచ్చు. వివిధ శాస్త్రాలలో జరిగే పరిశోధనలకు అవసరమైన సమాచారం ఒకే చోట లభించట వల్ల డేటా కలెక్షన్‌కు వెచ్చించవలసిన ఆర్థిక వనరులను పొదుపు చేసి, అవసరమైతే ఆ మిగులను ఇతర కీలక రంగాలకు మళ్లించడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, ఈ పథకం వివిధ అకాడమిక్ రంగాలకు అవసరమైన వనరుల లభ్యతను అందించడం ద్వారా, ఇంటర్ డిసిప్లీనరీ రంగాలలో అధ్యయనాలను ప్రోత్సహిస్తుంది. ఇది పరిశోధకులకు విస్తృత దృక్కోణాలలో సమాచారం అన్వేషించడానికి, వినూత్న పరిశోధనల ఫలితాలను ఆవిష్కరించటానికి నూతన మెథడాలజీ రూపాలను (మోడల్స్‌ను) రూపొందించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ పథకం అమలును వివిధ దశల్లో చేయటానికి ముందుగానే నిర్దిష్ట ప్రణాళికలు చేయాల్సి ఉంటుంది. మొదటి దశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్న అన్ని ఉన్నత విద్యా సంస్థలను, అలాగే పరిశోధనా సంస్థలను, వాటి ప్రయోగశాలలకు వనరుల లభ్యత అందించబడుతుంది. రెండవ దశలో ప్రైవేట్ విద్యాసంస్థలకు, పబ్లిక్- ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ద్వారా ఈ పథకాన్ని విస్తరించడం కోసం ప్రణాళిక సిద్ధం చేయబడింది. చివరి దశలో ప్రజా గ్రంథాలయాల ద్వారా సాధారణ ప్రజలకు కూడా ఈ వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా స్వతంత్ర పరిశోధకులకు, స్వతహా జ్ఞానాన్వేషకులకు కూడా ప్రపంచ స్థాయిలోని అకాడమిక్ వనరులను సమర్థవంతంగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పథకం విస్తృతి, పరిధి చాలా ఆకర్షణీయంగా ఉంది. ఇది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ వంటి వివిధ రంగాలలో 13,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ జర్నల్స్ కవరేజ్ కలిగి ఉంది. ఈ పథకం కీలక విజయాలలో ఒకటి ఏమిటంటే, ఎల్సెవియర్, స్ప్రింగర్ నేచర్, వైలీ, టేలర్ ఫ్రాన్సిస్, (ఐఇఇఇ) వంటి 30 ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం. ఈ ఒప్పందాల ద్వారా, ఒక్కో సంస్థ ప్రత్యేకంగా జర్నల్ సబ్‌స్క్రిప్షన్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, అన్ని సంస్థలకు సమాన ప్రాప్యత కల్పించబడుతుంది. ఈ పథకం ప్రయోజనాలు పరిశోధనా వనరులకు లభ్యత విలువ చాలా ఎక్కువ. ఈ సంస్థ విద్యార్థులకు, ఫ్యాకల్టీ సభ్యులకు తాజా అకాడమిక్ జ్ఞానాన్ని అందించడం ద్వారా భారతదేశ పరిశోధనా సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. అలాగే పరిశోధనా ఫలితాల నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది ముఖ్యంగా ద్వితీయ, తృతీయ స్థాయి నగరాలలోని సంస్థలకు, ప్రజలకూ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ ఖరీదైన అరుదైన పరిశోధనా ఫలితాలను ప్రచురించే జర్నల్స్ దొరుకుతాయి. అంతేకాకుండా, ఈ పథకం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఇపి) 2020లో పేర్కొన్న లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. ఇది పరిశోధనలకూ, వినూత్న ఆవిష్కరణకు జాతీయ అభివృద్ధికి దోహదపడే కీలక అంశాలు, అవకాశాలు విస్తృతంగా లభిస్తాయి. ఈ సంస్థ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఎన్‌ఆర్‌ఎఫ్) లక్ష్యాలతో కూడా అను సంధానం చేయబడి వాటి కార్యక్రమాలను సమన్వయం చేస్తుంది. ఇది భారతదేశంలో బలమైన పరిశోధనా సంస్కృతిని ప్రోత్సహించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం మరొక ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది ఖర్చు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేంద్రీకృత సబ్‌స్క్రిప్షన్ల ద్వారా ప్రభుత్వం ప్రచురణ సంస్థలతో మెరుగైన ఒప్పందాలను చేసుకోగలుగుతుంది. తద్వారా విద్యా వ్యవస్థపై మొత్తం ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. ఈ పథకం ద్వారా సేవింగ్ చేసిన డబ్బును పరిశోధన, అభివృద్ధికి అవసరమైన ఇతర కీలక రంగాలకు మళ్లించవచ్చు. అంతర్జాతీయ సంస్థల సహాయ సహకారాలను కూడా తీసుకొని జ్ఞాన-భాగస్వామ్య సంస్కృతిని పెంపొందించడానికి దోహదం చేస్తుంది. ఈ పథకం అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రశంసలు అందుకుంది. పరిశోధనా లభ్యతను జాతీయ స్థాయిలో అందించడానికి భారతదేశం చేసిన కృషిని ప్రపంచవ్యాప్తంగా నిపుణులు, విధాన రూపకర్తలు ప్రశంసించారు. ఈ పథకం అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు కూడా ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది, ప్రత్యేకించి ఖరీదైన జర్నల్ సబ్‌స్క్రిప్షన్ల వల్ల పరిశోధన ప్రగతి అడ్డుపడుతున్న దేశాలకు ఈ పథకం యొక్క భవిష్యత్ అవకాశాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. కానీ దీని దీర్ఘకాలిక విజయం కోసం నిరంతర పర్యవేక్షణ అవసరం. పరిశోధకులు ఇతర సంస్థల నుండి సాధారణ అభిప్రాయాలు సేకరించడం ద్వారా, లభ్యమయ్యే సేవల విధానాలను మెరుగు పరచడం సాధ్యమవుతుంది. మెరుగైన సబ్‌స్క్రిప్షన్ల ఒప్పందాలను చేసుకోవడం సాధ్యమవుతుంది. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనా సాధనాలు, అధునాతన డిజిటల్ లైబ్రరీలను ఈ పథకంలో ఏకీకృతం చేయడం ద్వారా దాని ప్రభావాన్ని మరింత పెంచవచ్చు. ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ జ్ఞాన ఆర్థిక వ్యవస్థలో పరిశోధనకు సమాన ప్రాప్యత ఇప్పుడు ఒక విలాసవంతమైన అంశం కాదు, అవసరమైన అంశం.

## ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్

వాషింగ్టన్ : అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సంస్థ డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ నియమితులయ్యారు. సెనెట్‌లో గురువారం జరిగిన ఓటింగ్‌లో 51-49 ఓట్ల తేడాతో కశ్యప్ గెలిచారు. డెమొక్రటిక్ పార్టీ ఎంపిలందరూ కశ్యప్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదవ డైరెక్టర్‌గా ఆయనను నియమిస్తూ అధ్యక్షుడు ట్రంప్ అధికారిక సంతకం చేశారు. ఎఫ్‌బిఐను పారదర్శకత, బాధ్యత, న్యాయానికి మారుపేరుగా పునర్నిర్మిస్తామని కశ్యప్ ఎక్స్‌లో పోస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన తల్లిదండ్రులకు 1980లో న్యూయార్క్‌లో కశ్యప్ జన్మిం చారు. న్యూయార్క్‌లో న్యాయ పట్టా పొందారు. యుకెలోని యూనివర్సిటీ కాలేజ్ లండన్ ఫ్యాకల్టీ ఆఫ్ లాస్‌లో అంతర్జాతీయ న్యాయ విద్యలో సర్టిఫికెట్ పొందారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా, హౌజ్ పర్మనెంట్ సెలెక్ట్ కమిటీ ఆన్ ఇంటెలిజెన్స్‌లో సీనియర్ కౌన్సిల్‌గా పనిచేశారు.

## బిబిసి వరల్డ్ సర్వీస్ ఇండియాకు రూ.3.44 కోట్ల జరిమానా




ఫారెన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిందంటూ బిబిసి వరల్డ్ సర్వీస్ (డబ్ల్యుఎస్) ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) శుక్రవారం రూ.3.44 కోట్లకు పైగా జరిమానా విధించింది. 2021 అక్టోబర్ 15 నుంచి సమ్మతించిన తేదీవరకూ రోజుకు రూ.5 వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. కంపెనీ డైరెక్టర్లు గైల్స్ ఆంటోనీ హంట్, ఇందు శేఖర్ సిన్హా, పాల్ మైకేల్ గిబ్బన్స్‌లకు ఒక్కొక్కరికీ కోటీ 14 లక్షల 82 వేల 950 చొప్పున జరిమానా విధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2023 ఆగస్టు 4న బిబిసి డబ్ల్యుఎస్ ఇండియా, దాని ముగ్గురు డైరెక్టర్లు, ఫైనాన్స్ హెడ్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చిన తరువాత విచారణ ప్రారంభమైంది. 2019 సెప్టెంబర్ 18న ఇండిస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ప్రమోషన్ శాఖ డిజిటల్ మీడియా కోసం 26శాతం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ పరిమితిని నిర్దేశిస్తూ ప్రెస్‌నోట్ జారీ చేసిందని, బిబిసి డబ్ల్యుఎస్ ఇండియా ఎఫ్‌డిఐ వంద శాతం కొనసాగించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంది.

## గాజాలోకి మొబైల్ ఇండ్లు

గాజా : ఇజ్రాయిల్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా సహాయ ట్రక్కులు గాజాలోకి ప్రవేశిస్తున్నాయి. అందులో భాగంగా 15 మొబైల్ ఇండ్లు తో కూడిన సహాయ ట్రక్కులు ఈజిప్ట్ నుంచి గాజాకు వస్తున్నాయని ఈజిప్ట్ మీడియా తెలిపింది. మొత్తంగా ఐదు ట్రక్కులు, బుల్డోజర్ ఈజిప్ట్ వైపు గల రాఫా క్రాసింగ్‌ను దాటి కరీం అబూ సలేం టెర్మినల్ వద్దకు వచ్చాయని, ఇక గాజాలోకి అనుమతించడమే తరువాయని ఈజిప్ట్ టెలివిజన్ చానెల్ అల్ కహెరా న్యూస్ తెలిపింది. కాగా గాజాలోని పాలస్తీనా అధికారుల నుండి దీనిపై వెంటనే ఎలాంటి సమాచారం అందలేదు. మరోవైపు గాజాలో పోలియో వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు ప్రారంభం కావాల్సి వుంది. ఇప్పటికే పోషకాహారం లేక దుర్భర స్థితిలో వున్న చిన్నారులకు కేవలం ఇలా వ్యాక్సిన్లు అందిస్తే సరిపోదని, వారికి సమతుల ఆహారం అందించాల్సి వుందని సేవ్ ది చిల్డ్రన్ సంస్థ పేర్కొంది. హమాస్ తమ చెరలో వుండగా ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన నలుగురు బందీల మృతదేహాలను గురువారం అప్పగించింది. ఖాన్ యూనిస్ నగరంలో ఈ అప్పగింత కార్యక్రమం జరిగింది. షిరి, యార్డెన్ బీబాస్ వారి ఇద్దరు కుమారులను ఆనాడు హమస్ బందీలుగా తీసుకెళ్ళింది. అయితే వారిలో తండ్రిని గత కాల్పుల విరమణ సందర్భంగా విడుదల చేసింది. బందీలుగా వారిని అదుపులోకి తీసుకున్నపుడు పిల్లల వయస్సు అరియల్ (4), కిఫిర్ (9మాసాలు)గా వుంది. వీరు ముగ్గురు ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలోనే మరణించారని హమాస్ వెల్లడించింది. హమస్ బందీల్లో కిఫిర్ అత్యంత పిన్న వయస్కుడు. 2023 నవంబరులో హమాస్ ఈ మేరకు ప్రకటన చేసింది. అయితే ఈ మరణాలను ఇజ్రాయిల్ అధికారులు ధృవీకరించలేదు. చివరి నిముషంలో కూడా వారు మరణించారని అంగీకరించడానికి కొంతమంది తిరస్కరించారు.

## అది ముడుపుల పథకం

వాషింగ్టన్ : 'వోటర్ల సంఖ్య' పెంపు కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల నిధులు సమకూర్చడాన్ని 'ముడుపుల' పథకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభివర్ణించారు. ప్రస్తుతం రద్దు చేసిన ఆ ఆర్థిక సహాయంపై పూర్వపు బైడెన్ ప్రభుత్వంపై విమర్శల పరంపరను ట్రంప్ కొనసాగించారు. వాషింగ్టన్ డిసిలో గురువారం రిపబ్లికన్ గవర్నర్ల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు. 'భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపు కోసం 21 మిలియన్ యుఎస్ డాలర్లా? భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపును మనం ఎందుకు పట్టించుకోవాలి? మనకు తగినన్ని సమస్యలు ఉన్నాయి. మన వోటర్ల సంఖ్య పెంపును మనం కోరుకోవాలి' అని ట్రంప్ అన్నారు. 'అనేక కేసుల్లో మనం దేని గురించి మాట్లాడుకుంటున్నామో ఎవరికీ తెలియదు. అది ముడుపుల పథకం. అక్కడ ఏమి జరుగుతోందో ఎవరికీ తెలియదు' అని ఆయన పేర్కొన్నారు. ఆ ఆర్థిక సహాయాన్ని ట్రంప్ ప్రశ్నించడం ఇది వారంలో మూడవ సారి. భారత్‌లో వోటర్ల సంఖ్య పెంపుదల నిమిత్తం ఎన్నికల కమిషన్‌కు యుఎస్ ఎయిడ్ 21 మిలియన్ డాలర్లు సమకూర్చిందని ఎలాన్ మస్క్ సారథ్యంలోని ప్రభుత్వ సామర్థ సంస్థ (డోజ్) వెల్లడించిన కొన్ని రోజుల తరువాత ట్రంప్ ఆ వ్యాఖ్యలు చేశారు.

## ఇంకెక్కడి బ్రిక్స్.. చచ్చిపోయింది

### ట్రంప్ ప్రేలాపనలు

వాషింగ్టన్ : అధిక సుంకాలు విధిస్తానని తాను చేసిన హెచ్చరికలతో బ్రిక్స్ విచ్ఛిన్నమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. బ్రిక్స్ భారత్ సహా పది దేశాలతో ఏర్పడిన అంతర్ ప్రభుత్వ సంస్థ. ఇందులో మన దేశంతో పాటు బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండోనేషియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సభ్య దేశాలు. బ్రిక్స్ దేశాలు డాలర్‌ను బలహీనపరుస్తున్నాయని, అందుకే 150 శాతం సుంకాలు విధిస్తానని తాను హెచ్చరించానని ట్రంప్ చెప్పారు. 'బ్రిక్స్ దేశాలు డాలర్‌ను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయి. కొత్త కరెన్సీని సృష్టించాలని అనుకుంటున్నాయి. డాలర్‌ను బలహీనపరుస్తామని ఏ బ్రిక్స్ సభ్యదేశం చెప్పినా దానిపై 150 శాతం సుంకం విధిస్తానని నేను అధికారంలోకి రాగానే అన్నాను. మీ వస్తువులు మాకు అవసరం లేదని చెప్పాను. దీంతో బ్రిక్స్ దేశాలు కకావికలమై పోయాయి' అని తెలిపారు. 150 శాతం సుంకం విధిస్తామని తాను చెప్పిన తర్వాత బ్రిక్స్ నోట మాట రాలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. వాటికి ఏం జరిగిందో తనకు తెలియదని, కానీ వాటి నుండి ఎలాంటి స్పందన రాలేదని చెప్పారు. కాగా డాలర్‌తో ఆటలాడాలని అనుకుంటే వంద శాతం సుంకాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ నెల 13న ట్రంప్ బ్రిక్స్ దేశాలను హెచ్చరించారు. బ్రిక్స్ జీవం కోల్పోయిందని వ్యాఖ్యానిం చారు. అమెరికా డాలర్ స్థానంలో ఏ ఇతర కరెన్సీని ప్రవేశపెట్టాలని వారు అనుకున్నా వారితో వాణిజ్యం నెరపబోమని బెదిరించారు. అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు కూడా ట్రంప్ ఇలాంటి హెచ్చరికలే చేశారు. గత సంవత్సరం జరిగిన 15వ బ్రిక్స్ సదస్సు ప్లీనరీ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ ప్రాధాన్యతను తగ్గించాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్ దేశాలు జాతీయ కరెన్సీలలోనే పరిష్కారాలను విస్తరించుకోవాలని, బ్యాంకుల మధ్య సహకారాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు.

# పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో పనులు వేగవంతం చేయాలి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మిలతో కలిసి పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన 16 ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద మొదటి విడుత లో 10 ప్రభుత్వ పాఠశాలల్లో 2 కోట్ల 74 లక్షల 15వేల రూపాయల నిధులతో పాఠశాలల్లో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు, పాఠశాలలో పచ్చదనం, వర్మి కంపోస్ట్, కిచెన్ గార్డెన్లు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్ల , స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛతనం కార్యక్రమం, నిపుణులతో చర్చలు, వైజ్ఞానిక క్షేత్రస్థాయి సందర్శనలు తదితర అంశాలను ప్రణాళికబద్ధంగా వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రెండవ విడతలో పీఎం శ్రీ పథకం కింద 6 ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన 20 లక్షల 25 వేల 500 రూపాయల నిధులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు పాఠశాలల్లో స్వచ్ఛ పచ్చదనం పెంపొందించుట హెర్బల్ గార్డెన్ల ఏర్పాటు, డిప్ ఇరిగేషన్ సిస్టం, వర్మీ కంపోస్ట్ ఇంకుడు గుంటలు, వివిధ రంగులతో కూడిన డస్ట్ బిన్లు, స్వచ్ఛత పక్వాడ స్వచ్ఛదనం కార్యక్రమం, నిపుణితో చర్చలు, విద్యార్థులకు క్షేత్రస్థాయి వైజ్ఞానిక సందర్శన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వర్మి కంపోస్టులు, ఇంకుడు గుంటలు ఏర్పాటు, జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు, రెడ్కో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు నిత్యం పర్యవేక్షిస్తూ సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో మార్చి మొదటి వారంలోగా ఆయా పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సెక్టోరల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.




# స్ఫూర్తి అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల అనుసార ప్రకారము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్ మామునూరు క్యాంపు నందు స్ఫూర్తి కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్ఫూర్తి కార్యక్రమం గురించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవుతారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపినారు. భావవ్యక్తీకరణ సరళంగా, సృజనాత్మకమైన ఆలోచనలు, తర్కబద్ధమైన ఆలోచనలు ఉండాలని తెలిపినారు. డాక్టర్ భరత్ సైక్రియాటిస్ట్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి, కానీ మానసిక ఒత్తిడికి గురికాకుండా, వారు ఎలాంటి ఉద్వేగం చెందకుండా, సూసైడ్ అటెంప్ట్ చేయకుండా, ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కారం మార్గాన్ని వేసుకోవాలని కోరినారు. విద్యార్థినీ విద్యార్థులు వారి పరీక్షల పైన, వ్యక్తిగత సమస్యల పైన, సంక్షిప్తమైన ఆలోచనతో, సమయస్ఫూర్తితో, విశ్లేషించకుండా సంఘర్షణకు లోనవుతున్నారు. అట్టి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, తోటి స్నేహితుల సలహాలు తీసుకొని సంఘములో గౌరవంగా జీవించడానికి ప్రయత్నం చేయాలి. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలిమానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎవరైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారు 1 4416 నెంబర్ను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని కోరినారు. డాక్టర్ అఖిల మాట్లాడుతూ సిపిఆర్ ద్వారా ఇతరుల ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది .కాబట్టి ప్రతి పౌరుడు, ప్రతి విద్యార్థి సిపిఆర్ పైన నిశినాతులై ఉండాలని తెలిపారు. ఏమైనా అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడినట్లయితే వారికి సిపిఆర్ ద్వారా ప్రాణ రక్షణ కల్పించవచ్చునని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ బి భరత్ కుమార్, యూనిట్ హాస్పిటల్, వైద్యాధికారిని డాక్టర్ అన్వేషి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, కళ్యాణి, రవీందర్, సంపత్, సత్యనారాయణ రెడ్డి, సుజాత అనితలత, రవికుమార్, పెద్దిరాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే స్ఫూర్తి కార్యక్రమం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**
**ఎన్ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్**
**విద్యార్థులతో కలిసి పక్షి షార్ట్ ఫిలిం వీక్షించిన కలెక్టర్**
**15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత**
**10వ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులను మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించిన చేస్ కలెక్టర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**







విద్యార్థుల్లో మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ నగర పరిధి ఎన్ ఎన్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణితో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులను మధ్యాహ్న భోజనానికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయిలో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. వచ్చే 15 ఏళ్లలో ప్రపంచాన్ని శాసించే స్థాయిలో భారత యువత నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆ స్థాయిలో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, సాంకేతికతను (టెక్నాలజీ) అవసరం మేరకే వినియోగించుకోవాలని, అధికంగా వినియోగిస్తే బానిసగా మారి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. విద్యార్థులకు సాయంత్రం వేళలో అందించే స్నాక్స్ ను రుచిచూసిన కలెక్టర్ బాగుందని అభినందించారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ కు గురి అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన కలెక్టర్ ఏసిపితో చరవాణిలో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ రైటింగ్ ప్యాడ్స్ ను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ కౌసల్య ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి ఏంఆర్ఓ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో ఈ మేరకు ప్రజాభవన్ లో బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.

**పకడ్బందీగా నిర్వహించిన రాష్ట్రం మరొకటి ఉండదు..**

రాహుల్‌గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం సమగ్రమైన కులగణన చేపట్టిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన అవశ్యకత ఏర్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయితే అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుందని సీఎం జోస్యం చెప్పారు. కులగణనను కాపాడుకోకపోతే బీసీలే నష్టపోతారని రేవంత్ రెడ్డి వివరించారు. కులగణనను ఇంత పకడ్బందీగా నిర్వహించిన రాష్ట్రం మరొకటి ఉండదని వివరించారు.

**రెండో విడత పూర్తికాగానే నివేదికకు చట్టబద్ధత..**

కులగణన నివేదిక ఆధారంగా బీసీల కోసం చేపట్టాల్సిన సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. బీసీల జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రెండో విడత పూర్తికాగానే నివేదికకు చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి వివరించారు. భవిష్యత్‌లో ఎవరూ కోర్టుకు వెళ్లకుండా చూసేందుకే రెండో అవకాశం ఇచ్చామన్నారు. కులగణన సర్వేలో ఎక్కడ తప్పులు జరిగాయో నిరూపించాలని రేవంత్ సవాల్ విసిరారు. అసెంబ్లీలో పెట్టి చట్టబద్ధత కల్పించడంతో తన బాధ్యత నెరవేరుతుందని సీఎం వివరించారు. జనాభా దామాషా ప్రకారం ఏం కోరుకుంటున్నారో బీసీలే చెప్పాలని కోరారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్‌లు భయపడుతున్నాయి. కేసీఆర్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలుగానే జనాభా శాతాన్ని చెప్పారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 5 కేటగిరీలు ఉన్నాయని వివరించారు. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదని దుయ్యబట్టారు. బీసీల లెక్క తేలితే మాకేంటి అని ఆ వర్గం అడుగుతారని బీజేపీ, బీఆర్ఎస్ భయపడుతోందని తెలిపారు. చారిత్రాత్మకమైన, సాహసోపేతమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం తీసుకుందని రేవంత్ పేర్కొన్నారు.

## రాజస్థాన్ అసెంబ్లీలో గందరగోళం..

**అసెంబ్లీలోనే నిద్రపోయిన ఎమ్మెల్యేలు**

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీలో శుక్రవారం గందరగోళం నెలకొంది. నిన్న ఆ రాష్ట్ర మంత్రి అవినాశ్ గెహ్లాట్ అసెంబ్లీలో భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరుతో గత ప్రభుత్వం వర్కింగ్ వుమెన్స్ హాస్టళ్లను ప్రారంభించిందని మంత్రి పేర్కొన్నారు. అయితే అలా చెప్పే సమయంలో.. దాదీ (బామ్మ) ఇందిరిగాంధీ అని మంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలను మంత్రి ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో ఆందోళన చేసిన ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. అనంతరం సభను సోమవారం ఉదయం 11 వరకు వాయిదా వేశారు. ఎమ్మెల్యేలు సస్పెండ్ చేసిన అనంతరం సభలోనే ధర్నా చేస్తున్నట్లు ప్రతిపక్షనేత టికారం జుల్లీ చెప్పారు. దీంతో ఆ ఎమ్మెల్యేలందరూ శుక్రవారం రాత్రంతా అసెంబ్లీలోనే నిద్రపోయారు. కాగా, మంత్రి అవినాశ్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్షనేత టికారం జుల్లి డిమాండ్ చేశారు. సస్పెండ్ అయిన వారిలో గోవింద్ సింగ్ దోస్తారా, రాంకేశ్ మీనా, అమిన్ కాగ్జి, జాకిర్ హుస్సేన్, హకమ్ అలీ, సంజరు కుమార్‌లు ఉన్నారు.

## 22 మంది మత్స్యకారులను భారత్‌కు అప్పగించనున్న పాకిస్తాన్

ఇస్లామాబాద్: జైలు నుండి విడుదలైన 22 మంది మత్స్యకారులను భారత్‌కు అప్పగించనున్నట్లు మీడియా శనివారం తెలిపింది. మత్స్యకారుల పదవీకాలం పూర్తికావడంతో శుక్రవారం కరాచీలోని మాలిర్ జైలు నుండి విడుదలైనట్లు పేర్కొంది. మత్స్యకారులను లాహోర్‌కు పంపేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఈధి ఫౌండేషన్ చైర్మన్ ఫైసల్ ఈది పేర్కొన్నారు. అక్కడి నుండి వారు భారత్‌కు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారని అన్నారు. అప్రయత్నంగా అంతర్జాతీయ జలాల్లో సరిహద్దులు దాటిన మత్స్యకారుల పట్ల ఇరుదేశాలు దయతో కూడిన విధానాలను అవలంబించాలని ఈది అభ్యర్థించారు. వాఘా సరిహద్దు ద్వారా వారిని పాక్ అధికారులు భారత్‌కు అప్పగించనున్నారని, అన్ని ప్రక్రియలు పూర్తిచేసిన తర్వాత భారత అధికారులు వారిని స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తారని మీడియా తెలిపింది. మత్స్యకారులు సరిహద్దులను గుర్తించకపోవడంతో ఇరువైపులా ఈఅరెస్టులు జరుగుతున్నాయని పేర్కొంది. జనవరి 1న ఇరుదేశాలు వెల్లడించిన ఖైదీల జాబితా ప్రకారం.. పాకిస్తాన్ జైళ్లలో మొత్తం 266 మంది భారత ఖైదీలు (49 మంది పౌరులు, 217 మంది మత్స్యకారులు) ఉన్నారు. భారత్ జైళ్లలో 462 మంది పాకిస్తాన్ ఖైదీలు (381 మంది పౌరులు, 81మంది మత్స్యకారులు) తెలిపింది.

## మోడీజీ ! ఇది వ్యక్తిగత అంశం కాదు.:

లక్నో :అమెరికాలో విలేకరుల సమావేశంలో అదానీ గురించి అడిగిన ప్రశ్నకు ప్రధాని మోడీ ఇచ్చిన సమాధానాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తప్పుపట్టారు. " నరేంద్రమోడీజీ.. అది వ్యక్తిగత అంశం కాదు. అది దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయం. " అని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్ లోని సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ విమర్శించారు. ఇటీవల ప్రధాని మోడీ అగ్రరాజ్యంలో పర్యటించిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూపుపై అమెరికాలో పెట్టిన కేసు గురించి ట్రంప్ తో భేటీ సమయంలో చర్చకు వచ్చిందా ? అని మీడియా సమావేశంలో మోడీకి ప్రశ్న ఎదురైంది. " భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం. వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకుంటాం. ప్రతి భారతీయుడిని మావాడి గానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు" అని ప్రధాని వెల్లడించారు. ఈ సమాచారాన్ని రాహుల్ గతం లోనూ విమర్శించారు. ఈ విషయం గురించి దేశంలో ఎవరైనా ప్రశ్నిస్తే మౌనం దాల్చే ప్రధాన మంత్రి అదే ప్రశ్నను విదేశాల్లో ఎవరైనా అడిగితే అది వ్యక్తిగత విషయమని బదులిస్తారు " అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో అడ్వెంచర్ క్యాంప్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నెహ్రూ యువ కేంద్రం, హనుమకొండ జిల్లా మై భారత్ ప్రోగ్రామ్ కింద వరంగల్ కోట, గుండు చెరువు పరిసర ప్రాంతంలో అడ్వెంచర్ క్యాంప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నెహ్రూ యువ కేంద్రం ఉపదర్శకుడు చింతల అన్వేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా యువజన, క్రీడల అధికారి గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ, అడ్వెంచర్ క్యాంప్ ద్వారా శారీరక దృఢత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పని చేసే నైపుణ్యం, సహకార భావన, సమస్యల పరిష్కార సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, భయాలను అధిగమించడం వంటివి అభివృద్ధి చెందుతాయి. ముఖ్యంగా, బాలికలు తమ సామర్థ్యాన్ని ఏ రంగంలోనైనా ప్రదర్శించవచ్చు" అని పేర్కొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ యువజన పురస్కార గ్రహీత మండల పరశురాములు (భారత ప్రభుత్వ పురస్కార విజేత) మాట్లాడుతూ, "అడ్వెంచర్ క్యాంప్ అనేది ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తూ, శారీరక, మానసిక మరియు సామాజిక నైపుణ్యాలను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది వ్యక్తులను తమ పరిమితులను దాటి ముందుకు సాగేందుకు ప్రోత్సహించి, సహజ వాతావరణాన్ని మరింతగా అర్థం చేసుకునేలా చేస్తుంది" అని అన్నారు. ఇది భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'మై భారత్' కార్యక్రమం ద్వారా యువతకు గొప్ప వేదికగా మారుతోంది. ఇంకా, భారత ప్రభుత్వం అంతర్జాతీయ యువ మార్పిడి కార్యక్రమాలను ప్రారంభించాలని కోరుతున్నాను అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పర్యాటక అధికారి ఎం. శివాజీ, ప్రభుత్వ పింగ్లే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, డా. సువర్ణ (ఎన్సీసీ అధికారి), డా. మమత, డా. రత్నమాల (ఎన్ఎస్ఎస్ అధికారులు), డా. సురేశ్ బాబు, ఆర్. రాజేశ్వరి, అడ్వెంచర్ కోచ్‌లు పి. అన్విత, ఈశ్వర్ పాల్గొన్నారు. శనివారం పింగ్లే డిగ్రీ కళాశాల విద్యార్థినుల కోసం రాక్ క్లైంబింగ్, లేడర్ క్లైంబింగ్, కయాకింగ్, టీమ్ బిల్డింగ్ వంటి మొత్తం అడ్వెంచర్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండల అధ్యక్షులు నారాయణ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

వాంకిడి మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ, ఓటు నమోదు చేసుకున్న ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రతి ఓటర్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరించి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి జిల్లాలోని పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**సిర్పూర్, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి మెదక్-నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మన వుటుకూరి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మన నరేందర్ అన్నని గెలిపించాలని శనివారం వాంకిడి మండల కేంద్రంలో సమావేశంలో డీసీసీ కొక్కిరాల విశ్వప్రసాద్ రావుతో పాటు కంటోన్మెంట్ ఏమ్మెల్యే గణేష్ మాట్లాడం జరిగింది.

## ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో వస్తున్నాం

**మంచిర్యాల, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

ప్రజలకు మంచి సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో వస్తున్న బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి రాబోయే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టాభద్రులు అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కుమార్తె సుచిత్ర అభ్యర్థించారు. శనివారం బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.

## పట్టభద్రుల చూపు బిజెపి వైపు



**జగిత్యాల, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

పట్టభద్రుల చూపు బిజెపి వైపు ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ కేంద్రంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి, కుర్మా మల్లరెడ్డి పాల్గొన్నారు.

## తాటికల్లు సేవించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



జనగామ, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు.

## బాన్సువాడలోపట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

బాన్సువాడ, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలో శనివారం ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని పట్టబదులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖలేక్, ఏజస్, కిరణ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

పటాన్‌చెరు, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి పట్టణంలో శనివారం జరిగింది. చిట్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న రాజేంద్రప్రసాద్ ఉదయం పాఠశాల కు వెళ్ళేందుకు రెడీ అయ్యాడు. అకస్మాత్తుగా గుండెల్లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఉపాధ్యాయుని మృతికి డిఈవో వెంకటేశ్వర్లు సంతాపం తెలిపారు

## మహాశివరాత్రికి అదనంగా ఎన్ని కెమెరారాలంటే...!

వేములవాడ, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో రోజులపాటు ఘనంగా మహాశివరాత్రి జరగనుంది. నేపథ్యంలో మీడియాతో ఈవో వినోద్ మాట్లాడుతూ. ప్రస్తుతం ఆలయ పరిసర ప్రాంతాల్లో 240 కెమెరాలు ఉన్నాయని, ప్రత్యేకంగా మహాశివరాత్రి కోసం అదనంగా 180 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఈవో వినోద్ పేర్కొన్నారు. ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

## మణుగూరులో ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ



భద్రాచలం, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): భద్రాచలం ఐటిడిఏ పీఓ రాహుల్ మణుగూరులో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. శనివారం మణుగూరు ఐటిడిఏ హౌసింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడిచే పోలీస్ కౌన్సెలింగ్ హౌసింగ్ ను పిఓ రాహుల్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఐటీడీఏ కాంప్లెక్స్ ను పరిశీలించారు. ఆయన వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్..

**వృధాగా పోతున్న నీరు**

మధిర, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్): ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి పోవడంతో మంచి నీరంతా వృధాగా పోతుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కావున తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి విషయంపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## లడ్డు తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ శ్రీ సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకునే భక్తుల కోసం తయారీ చేస్తున్న ప్రసాదాల(లడ్డు) తయారీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తగిన సూచనలు చేసినట్లు తెలిపారు.

## న్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

**వరంగల్ వెస్ట్, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గాను అన్నివిధాలుగా సన్నద్ధం కావాలని జనగాం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాబోయే ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్, స్టేజ్-1, 2 రిటర్నింగ్, రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లతో ముందస్తు శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## మహిళలకు 300 కుట్టు మిషన్‌లు పంపిణీ



**జహీరాబాద్, ఫిబ్రవరి 22(జై భీమ్ న్యూస్):**

జహీరాబాద్ పట్టణ పరిధిలోని పస్తాపూర్ ఎస్వీ కన్వెన్షన్ హాల్లో శనివారం వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో కోలిండియా లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో శనివారం మహిళలకు 300 కుట్టు మిషన్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కోల్ ఇండియా కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ సచిన్ వికాసం, అధ్యక్షులు కొత్త కాపు లక్ష్మారెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాటి శుక్లవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



## ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షునిగా డాక్టర్ బరిగెల శివ

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధకునికి అరుదైన గౌరవం**

**17 రాష్ట్రాలకు గాను ఎడిటర్స్ అధ్యక్షులను నియమించారు**

**తెలంగాణ యువకుడు జై భీమ్ సంస్థల ఎడిటర్ డాక్టర్ బరిగెల శివను అధ్యక్షునిగా నియమించారు**

**అల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి బాధ్యతను పెంచింది**

**ప్రజాసేవకు, పత్రికా,మీడియా రంగంలో మరింత చేరువచేసింది**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

కష్టపడి పని చేస్తూ నిజాయితీగా నిలిస్తే ఎంతటి గొప్ప అరుదైన అవకాశాలు లభిస్తాయో ప్రస్తుతం భారతదేశ వ్యాప్తంగా ఆల్ ఇండియా ఏడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా 17 రాష్ట్రల పత్రిక టీవీ రంగానికి సంబంధించిన యాజమాన్య ఎడిటర్లను ఎంపిక చేయడం జరిగింది.అందులో అతి చిన్న వయస్సుడైన డాక్టర్ బరిగెల శివను తెలంగాణ రాష్ట్ర అల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం.ఉన్నతమైన లక్ష్యాలతో కష్టాన్ని ఎదుర్కొని పనిచేయడం గొప్ప వ్యక్తుల లక్ష్యం.ప్రజాస్వామ్యంలో అట్టడుగు వర్గాల ప్రజల కోసం కష్టపడీ,నిలబడి పనిచేయడం ఎవరు గుర్తించకపోయిన మనకు దక్కే గౌరవాలు మనం చేసే సేవపై ఎంతో ఉన్నతమైన బాధ్యతను పెంచుతాయి.సరిగ్గా అలాంటి పరిస్థితులని జై భీమ్ సంస్థల యజమాని డాక్టర్ బరిగెల శివ ఆస్వాదిస్తున్నారు.ఆల్ ఇండియా ఎడిటర్ అసోసియేషన్ ఈరోజు భారతదేశ వ్యాప్తంగా17 రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించిన నేపథ్యంలో ఆల్ ఇండియా ఎడిటర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ బరిగెల శివను నియమించినందుకుగాను జాతీయ అధ్యక్షులు కిరణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

(1)బరిగెల శివ-తెలంగాణ
(2)గోపాల్ సింగ్ గౌతమ్ ఉత్తరాఖండ్
(3)సురేంద్ర మెహ్రా- మధ్యప్రదేశ్
(4)శంకర్ యాదవ్-జార్ఖండ్
(5)భావేష్ కుమార్ మండల్ బీహార్
(6)భైరులాల్ మాలీ-రాజస్థాన్
(7)బ్రిజేంద్ర కుమార్-హర్యానా
(8)ప్రకాష్ కుమార్ యాదవ్ ఛత్తీస్‌గఢ్
(9)విజయ్ కుమార్-ఉత్తరప్రదేశ్
(10)అశుతోష్ నాయక్ -ఒడిశా
(11)అమర్జీత్ నిషాద్-గుజరాత్
(12)సంతోష్ కుమార్-కేరళ
(13)పురాన్ తమంగ్-సిక్కిం
(14)పవన్ గైక్వాడ్-మహారాష్ట్ర
(15)వదాటి వివేకానందరెడ్డి ఆంధ్రప్రదేశ్
(16)ముని కృష్ణ-కర్ణాటక
(17)బాసుమతరీ-అస్సాం

మాకు దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ఎడిటర్ అసోసియేషన్ లో పనిచేయడం గర్వంగా ఉంది ఈ క్రమంలో అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మన అసోసియేషన్ లో ఓబీసీ ఎస్సీ,ఎస్టీ ఎడిటర్లను కనెక్ట్ చేయడానికి మా వంతు బాధ్యతతో మరింత ఎక్కువ మందిని అసోసియేషన్ లో మేము చేర్పిస్తామని ఆశిస్తున్నాం

## పోలీస్ శాఖ అవసరాలు తీరుస్తాం

**దేశంలో తెలంగాణ పోలీస్ కు మంచి పేరు ఉంది**

**రాష్ట్రం నగర రాజ్యముగ అభివృద్ధి చెందుతుంది.. ఆ మేరకు భద్రత పెరగాలి**

**డీప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలో ప్రతి పౌరుడు సురక్షితంగా జీవిస్తున్నారు అన్న భరోసాతో ఉండాలి,ఆ మేరకు పోలీసు శాఖ అవసరాలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశాల్లో ఆయన పలు అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణ రాష్ట్రం శర వేగంగా అభివృద్ధి చెందుతుంది,నగర రాజ్యముగ రాష్ట్రం స్థిరపడుతుంది అని వివరించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాలుగవ నగరం ఫ్యూచర్ సిటీ సైతం సిద్ధం అవుతుంది, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్ద ఎత్తున హైదరాబాద్ కు, రాష్ట్రానికి వలసలు పెరుగుతున్నాయని ఈ మేరకు భద్రత విషయంలో హోం శాఖ సిద్ధం కావాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని పోలీసు ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు ఉంది,ప్రధానంగా సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారం విషయంలో దేశంలో అగ్రస్థానంలో ఉన్నారు అందుకు ఉన్నతాధికారులు,సిబ్బందికి డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది నివాసానికి క్వార్టర్స్ నిర్మించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో ఎక్కడెక్కడ పోలీస్ క్వార్టర్స్ నిర్మాణానికి అవకాశం ఉందో వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఎం పోలీస్ ఉన్నతాధికారులను కోరారు. సిఎస్ఆర్ నిధులు సమీకరించేందుకు అవకాశం ఉన్న ప్రతి చోట అధికారులు ప్రయత్నం చేయాలని,పోలీస్ శాఖ బలోపేతానికి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. గత ఏడాది కాలంగా పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీల వివరాలు పైన సమీక్షించారు. గ్రేహౌండ్స్,నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్ సర్వీస్ మెన్ మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాల పై సమావేశంలో నివేదిక సమర్పించారు. డిజిపి జితేంద్ర మొత్తం శాఖ పరంగా రానున్నయ్యడానికి అవసరమైన బడ్జెట్ పై నివేదిక సమర్పించారు.సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవి గుప్తా,డీజీఅభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్,ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర,హైదరాబాద్ సిటీ కమిషనర్ సివి ఆనంద్,రాచకొండ సిపి సుధీర్ బాబు,సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య విద్యాసంస్థలపై చర్యలేవి ?

మొదటి పేజీ తరువాయి

WRIT PETITION UNDER ARTICLE 226 OF THE CONSTITUTION OF INDIA

IN THE HIGH COURT OF TELANGANA AT HYDERABAD

Writ Petition No. __ of 2025

IN THE MATTER OF:-

Ramesh Babu Rekulapelli...PETITIONER

VERSUS

The State of Telangana & ORS. ...RESPONDENTS

MEMO OF PARTIES :

Ramesh Babu Rekulapelli,
Advocate,
H.No: 13 – 1 – 130 / 1, Rekulapelliwada,
Matwada, Warangal
Hyderabad, Telangana - 506002
... Petitioner

Versus

1. Sri Rahul Singh, IAS.,
Chairman,
Shiksha Kendra, 2, Community Centre,
Preet Vihar, Delhi – 110092.
........ Respondent No.1

2. Sh. Himanshu Gupta, IAS, Secretary & Affiliation Head, The Central Board of Secondary Education,

Shiksha Kendra, 2, Community centre, Preet Vihar,
New Delhi - 110092
........ Respondent No.2

3. Suvendu Sekhar Das, The Regional Officer, CBSE, 2nd & 3rd Floors, Stalin Central, M G Road, (Beside Hotel Manorama), Governor Pet,
Vijayawada - 520002
........ Respondent No.3

4. The State of Telangana,
Represented by its Principal Secretary,
Department of Education, B-block, 2, Telephone Bhavan Rd, Saifabad,
Khairtabad, Hyderabad, Telangana 500004
........ Respondent No.4

5. Sri Chaitanya Educational Institutions,
Sri Sai Plaza, Plot No. 80, Kasetty Heights, Opposite Horizon Hotel, Ayyappa
Society, Guttala Begumpet, Kavuri Hills, Madhapur,
Hyderabad, Telangana – 500081
........ Respondent No.5

PUBLIC INTEREST LITIGATION IN THE NATURE OF WRIT OFMANDAMUS UNDER ARTICLE 226 OF THE CONSTITUTION OFINDIA PRAYING FOR ISSUANCE OF WRIT ORDERS OR DIRECTIONS IN THE NATURE OF MANDAMUS DIRECTING THE RESPONDENTS TO TAKE EFFECTIVE STEPS

To,

The Hon'ble Chief Justice and other Hon'ble Judges of the High Court of Telangana.

The humble petition of the Petitioner above named most respectfully sheweth:

1. The Petitioner is an Advocate practicing at the High Court of Telangana and is filing this Public Interest Litigation (PIL) for the enforcement of the rules and regulations of the CBSE and in the interest of the students and public at large.

2. The Respondent No. 1 is the Chairman of Shiksha Kendra, who is the authority concerned with matters related to CBSE affiliated schools.

3. The Respondent No. 2 is the Central Board of Secondary Education (CBSE), the authority responsible for granting affiliations to schools as per the norms prescribed in their CBSE Bylaws.

4. The Respondent No. 3 is the Regional Officer of CBSE, Hyderabad, who is responsible for overseeing the functioning of CBSE affiliated schools in the region and also ensuring that they are scrupulously following the CBSE norms as per the license given to the said schools.

5. The Respondent No. 4 is the State of Telangana, represented by its Principal Secretary, Department of Education, which is concerned with the overall education system in the state and also the authority to ensure that the norms are being followed by the schools as per the affiliations and Telangana Education Act 1982.

6. The Respondent No. 5 is Sri Chaitanya Educational Institutions, which runs several schools in Hyderabad and other places.

7. The Petitioner submits that several Sri Chaitanya Schools in Hyderabad are operating without proper affiliation or in violation of CBSE norms. These schools, while claiming to be CBSE affiliated, are either operating from unregistered premises or are conducting classes/exams in unauthorized locations, thereby misleading the public and jeopardizing the future of students.

8. The petitioner has specifically mentioned the details of the following Sri Chaitanya Schools running in Ranga reddy and Hyderabad Districts doesn't have any affiliation granted by CBSE Delhi authorities. The Sri Chaitanya Schools mentioned below have obtained State board permission from pre primary / 1st Class to 7th Class only but are running CBSE syllabus illegally without any authenticated affiliation from CBSE Board for more than 6 years (Annexure – 1).

a) Chaitanyapuri Branch

Sri Chaitanya School
Panineeya Mahavidyalaya Public School, ,V V Nagar, Chaitanyapuri,
Dilsshuknagar, 500060,
Opp Thakur Hari prasad Institute,
Hyderabad, Telangana
90009 01052 / 72888 90831 / 91211 79664
Principal Details
Mrs. Nayudu Venkata Basava Usha Rani
9000901052

b) Adibatla Branch

Sri Chaitanya School
Sri Chaitanya School, Near Tata Aero Space, Tcs Road,
Adibatla, 501510,
Hyderabad, Telangana
80089 04856 / 91211 79778 / 91211 79779 / 91211 79780 / 91211 79781
Principal Details
Mr. Boddu Satish Kumar

c) Hasmathpet Branch

Sri Chaitanya School
Survey No .1, Seetharampuram, Malla Reddy Garden Lane,
Old Bowenpally, Hasmathpet, Secunderabad-500011,
Beside Kalyani Theatre,
Hyderabad, Telangana
90009 01229 / 90009 86543/ 90009 22744
Principal Details
Ramulu Jangam

d) Jubilee Hills Branch

Sri Chaitanya School
Plot No;368 & 367, Kakateeya Hills Rd 8, Kakatiya Hills,
Guttala_Begumpet, Kavuri Hills, Jubilee Hills,
Hyderabad, Telangana
72888 91905 / 72888 91906 / 8978111906
Principal Details
Ms. Sunira Goswami

9) The Petitioner has specifically mentioned the details of the following Sri Chaitanya Schools operating in violation of CBSE norms in his representation dated 19.02.2025 (Annexure-2):

a) The following school is running CBSE Syllabus without affiliation since 4 years without CBSE affiliation. It has been accorded CBSE affiliation from 01/04/2025 to 31/03/2030

Affiliation No.: 3630499
Khalsa Branch
Sri Chaitanya School
Address: SY.NO.24/1 - 25/PART, WARD.NO.4, BLOCK.NO. 3, Hayathnagar, Khalsa, Hayathnagar R.R. Dist, Rangareddy, Telangana – 501505
Affiliation Period: 01/04/2025 to 31/03/2030

b) Sri Chaitanya School,
Affiliation No.: 3630344
D.No.A-17/4,Plot No: 45 and 46,
Mallapur Main Road
Beside Telephone Exchange, Durga Nagar
Nacharam
Medchal - MalkajgiriDist
Telangana-500076
Ph.: 9000955755

This above branch located at Nacharam Medchal – Malkajgiri District known as Nacharam Branch is forwarding the students of Sri Chaitanya un affiliated schools located at Chaitanyapuri, Adibatla, Khalsa since 5 years & Some of the students of Hasmathpet branch this academic year 2024 – 25. Details can be found in the List of Candidates (LOC) of X Class students sent to CBSE Board every year to appear in board exams.

c) Sri Chaitanya School,
Affiliation No. 3630160
Survey No. 28, Hydershakote (V)
Rajendranagar, Ranga Reddy Dist.
Ph: 7288891906

This branch is affiliated to CBSE board but running State Board syllabus and forwarding the students of Sri Chaitanya un affiliated school located at Jubilee hills known as Jubilee hills branch since 5 years.

d) Sri Chaitanya School,
Affiliation No. 3630108
GUNDLAPOCHAMPALLY (V), MEDCHAL (M),
RANGA REDDY DISTRICT

This above branch located at Gundlapochampally, Medchal – Malkajgiri District known as Kompally Branch is forwarding the students of Sri Chaitanya un affiliated schools located at at Hasmathpet, Bowenpally known as Hasmathpet branch since 6 years.

e) Sri Chaitanya school 20/A, phase2, Electronic Complex, ECIL Cross Roads, ECIL, extension, Kushaiguda, Hyderabad, Secunderabad, Telangana 500062.
Ph: 9000920506.

This above branch located at ECIL, Ranga Reddy District known as ECIL Branch is forwarding the some students of Sri Chaitanya un affiliated schools located at at Hasmathpet, Bowenpally known as Hasmathpet branch this academic year 2024 – 25.

10. The Petitioner submits that the said representation (Annexure-1) was sent to the Respondent No. 1, but no action has been taken till date. The inaction of the Respondents is detrimental to the interests of the students and the public.

11. The Petitioner submits that the operation of these un-affiliated/irregularly functioning schools is in clear violation of the CBSE bye-laws and regulations, which mandate that affiliated schools must operate from their registered premises and adhere to all the prescribed norms.

12. The Petitioner states that the branches located at Hasmathpet, Kavuri Hills (Jubilee Hills branch), Chaitanyapuri and Adibatla neither have any Fire NOC nor Affiliation from CBSE board.

13. The Petitioner has gathered documentary evidence to support his claims and is ready to produce the same before this Hon'ble Court.

14. The Petitioner has no other efficacious remedy except to approach this Hon'ble Court under Article 226 of the Constitution of India.

PRAYER

In the light of the foregoing, the Petitioner humbly prays that this Hon'ble Court may be pleased to:

a. Issue a Writ of Mandamus directing the Respondents, particularly Respondents 1, 2, and 3, to initiate immediate disciplinary action against the erring Sri Chaitanya Schools mentioned in the representation (Annexure-1), including closure of the un-affiliated/irregularly functioning schools.

b. Direct the Respondent No. 4 to ensure the proper enforcement of CBSE regulations within the State of Telangana.

c. Thorough and in depth investigation by CBI & ED for misappropriation of funds

d. File a Cheating case on the Sri Chaitanya School Management for running un affiliated CBSE Schools and cheating the parents and students under Sections 17, 316, 318 (4) of BNS.

d. Pass any other order or direction which this Hon'ble Court may deem fit and proper in the interests of justice.

Dated: 19.02.2025

Place: Hyderabad

[Signature of Advocate]
Ramesh Babu Rekulapelli
Advocate for the Petitioner

*Annexure-1: Copy of the representation dated 1st November 2024, 22nd November 2024, 12th December 2024, 23rd January 2025 and 01.02.2025.*

అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ప్రతి సంవత్సరం వేలకోట్ల రూపాయల టర్నోవర్తో విద్యా వ్యాపారాలకు పాల్పడుతూ విద్యాసంస్థలను నడిపిస్తుండడం వాటిని ప్రభుత్వాలు పసిగట్టకుండా వదిలేస్తుండడం జాతీయ స్థాయి విద్యా దోపిడీకి దారితీస్తున్నట్లుగా ఉందన్నారు.రాష్ట్ర పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థలు సీబీఎస్ఇ సిలబస్ ను పాటిస్తూ సామాన్య విద్య విధానాలను కొనసాగిస్తూ చాలీచాలని ఫీజులతో విద్యాసంస్థలను నడిపిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు.కేవలం ధన సంపాదననే ప్రాధాన్యంగా పెట్టుకొని విద్యా వ్యాపారం చేయడంలాంటిది శ్రీ చైతన్య విద్యాసంస్థలకే సాధ్యమవుతుందన్నారు.నేటి రోజుల్లో ఎల్కేజీ ఫీజు లక్షల్లో పలుకుతుందంటే కేవలం శ్రీ చైతన్య విద్యాసంస్థల ఫీజుల దోపిడే కారణమన్నారు. లెక్కలేనన్ని ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై సంవత్సరాల కాలం పాటు పోరాటాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతూ ఉన్నప్పటికీ శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడిని మాత్రం అరికట్టలేకపోతున్నారన్నారు. ప్రైవేట్ విద్యకు కార్పొరేట్ విద్యకు సామాన్య విద్యకు తేడా లేకుండా సంపదే ముఖ్యమైనట్టుగా కొనసాగించబడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై రాష్ట్ర విద్యా సంస్థల అధికారులైన ఐఏఎస్ అధికారులు కూడా చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.సామాన్య విద్యాసంస్థలపై కొరడాలు జూలిపిస్తూ నోటీసుల మీద నోటీసులు జారీ చేస్తూ ఉక్కిరిబిక్కిరి చేసే విద్యాధికారులకు శ్రీ చైతన్య విద్యాసంస్థలపై అంతటి ప్రేమను ఎందుకు ప్రదర్శిస్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.విద్యను పంచాలి గానీ వ్యాపారం చేయొద్దన్నారు. సంవత్సరాల కాలం పాటు వ్యాపారంలో పేరుమోసిన సంస్థగా పేరుగాంచుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను కట్టడి చేయకపోతే విద్యా నియమాలకు తూట్లు పడే ఆస్కారం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయలేదనే భరోసాతో దినదినానికి రెక్కలు పైకి ఎగిరేసినట్టుగా విద్యను కొనసాగిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు జరగకుండా అడ్డుపడుతున్న అధికారులు ఎవరంటూ తెలంగాణ సమాజం ప్రశ్నిస్తుందన్నారు.ముఖ్యంగా రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలలో విపరీతంగా విద్యా దోపిడీ జరుగుతుందన్నారు.పేదలకు విద్యను పంచడంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుంటే ప్రభుత్వ అధికారులు,పాఠశాల విద్యాధికారులు ప్రభుత్వ పెద్దల కనసందల్లో ఇంతటి ఘోరమైన విద్యా దోపిడి శ్రీ చైతన్య విద్యాసంస్థల రూపంలో కొనసాగుతుండడం పసిగట్టలేని అంశంగా మారిపోయిందన్నారు. ఒకవైపు విద్యార్థులు మరోవైపు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు అందరూ కలిసికట్టుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల దోపిడి పై ప్రశ్నిస్తున్నప్పటికిని వాటన్నింటిని పట్టించుకోకుండా ఇదంతా కేవలం ఆయా ప్రభుత్వాల కనసందల్లోనే సాగుతుందని పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు.అధికారులను మేనేజ్ చేసుకోవడం నాయకులను మెప్పించుకోవడం పెద్ద పనేం కాదంటూ విద్యాసంస్థలు కొనసాగిస్తున్న దోపిడీ దానికి కారణం అన్నారు. సామాన్య ప్రైవేట్ విద్యాసంస్థలకు జిల్లా విద్యాధికారులు కఠినమైన ఆంక్షలు విధిస్తూ విచారణలో భాగంగా ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలిస్తూ సరియైన రీతిలో వసతులు లేని పాఠశాలలపై విద్యాసంస్థలపై చర్యలు చేపట్టడమే కాకుండా కఠినంగా శిక్షిస్తూ పలురకాల ఇబ్బందులకు గురి చేస్తున్న పాఠశాల విద్యాశాఖ అధికారులకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడిపిస్తున్న విద్యార్జననంపై చర్యలు ఎందుకు చేపట్టడం లేదన్నారు.అదే క్రమంలో కేవలం ఒకే ఒక్క విద్యా సంస్థ ఐన శ్రీ చైతన్య విద్యాసంస్థలను విద్యాధికారులు ఎందుకు ప్రేరేపిస్తున్నారని ప్రశ్నించారు.సామాన్య విద్యా సంస్థలకు ఒక న్యాయం పేరు మోసిన కార్పొరేట్ విద్యా సంస్థలకు మరొక న్యాయం జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏళ్ళ తరబడి కొనసాగుతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలో ఇప్పటివరకు పేద విద్యార్థులకు ఎంతమందికి ఉచితంగా విద్యను అందించారో గణాంకాల లెక్కలను ప్రజా క్షేత్రంలో బహిరంగపరచాలన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో ప్రధానమైన సంస్థల ఆఫ్లికాషన్స్ అనుమతుల ఆధారంగా పేర్కొనబడిన అప్లికేషన్ నెంబర్ 3630499 హయత్ నగర్ రంగారెడ్డి జిల్లా,మరో అప్లికేషన్ నెంబర్ 3630344 మల్లాపూర్ మెయిన్ రోడ్ దుర్గా నగర్ నాచారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,మరో అప్లికేషన్ నెంబర్ 363108 గుండెపోచంపల్లి మేడ్చల్ మండలం రంగారెడ్డి జిల్లా, మరో అప్లికేషన్ నెంబర్ 3630160 రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లా, ప్రముఖ విద్యా సంస్థలలో అన్నిచోట్ల సీబీఎస్ఈ సిలబస్కు అనుమతులు పొంది రాష్ట్రస్థాయి విద్యాసంస్థల సిలబస్ను కొనసాగిస్తూ సెంట్రల్ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తుండడం తెలంగాణ ప్రభుత్వం గమనించలేకపోతుందన్నారు. అప్లికేషన్ అనుమతులు ఆధారాలను మంజూరు చేసిన విద్యాశాఖ అధికారులపై కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యాశాఖ అధికారులు అనుమతులు మంజూరు చేసే క్రమంలో సిద్ధపరచిన ప్రాథమిక విచారణ నివేదికలను తెలంగాణ విద్యాసంస్థల వెబ్సైట్లో పొందుపరిచి శ్రీ చైతన్య విద్యాసంస్థల నిజాయితీని నిజనిర్ధారణ పరుస్తూ తెలంగాణ సమాజానికి తెలియజేయాలని సూచించారు. పాఠశాల విద్యాశాఖ అధికారులే అక్రమాలకు పాల్పడితే విద్యాసంస్థలు బ్రతికేదేలా అంటూ ప్రశ్నించారు.విద్యా నియమాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలను కొనసాగిస్తున్న విద్యాసంస్థల పట్ల చర్యలు తీసుకుంటున్న అధికారులు ఇంతటి బహిరంగంగా విద్యా దోపిడీకి పాల్పడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై రవ్వంత చర్యలు తీసుకోకపోగా సంవత్సరాల తరబడి అప్లికేషన్ నియమాలకు విరుద్ధంగా కొనసాగుతున్న విద్యాసంస్థలను రాష్ట్ర పరిధిలోని జిల్లాల వారిగా విద్యాశాఖల అధికారులు దగ్గరుండి అక్రమంగా కొనసాగుతున్న విద్యాసంస్థలను ప్రోత్సహించడం అనేది ఎంతటి దుర్మార్గమో ఇటు ప్రభుత్వం అటు విద్యాశాఖ మంత్రి పసిగట్టాలని కోరినారు.తప్పులకు పాల్పడుతున్న అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థలకు సహకరిస్తున్న విధానాన్నిబట్టి విద్యా దోపిడీ...ధన దోపిడిదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**ఉన్నత విద్యా మండలి అధికారులే ఆదర్శం..**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా మండలి సంస్థ అధికారులు చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆచార్య పురుషోత్తం సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్ లాంటి అధికారులు ఉన్నత విద్య నియమాలను ఎంత చక్కగా అమలు పరుస్తున్నారో వాటన్నిటిని పసిగడుతూ మిగతా విద్యా శాఖల అధికారులు సిగ్గు తెచ్చుకోవాలి.విద్య పదికాలాలపాటు సమూలంగా బ్రతికుండాలని విద్యా చట్టాలను విద్యా నియమాలను మునుపెన్నడూ లేని విధంగా నూతన పందాలో అమలుపరుస్తూ 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న విధులు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.అధికారులు అధికారంలో చూపిస్తున్న కృషి మార్గదర్శకాలుగా నిలువడానికి ఉత్తమమైన కృషి,ప్రతిభను కనబరుస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా వ్యవస్థకు దోహదపడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు ఉన్నత కార్పొరేట్ విద్యాసంస్థలను అప్లికేషన్స్ ఆంక్షల విషయంలో ఉరకలు పెట్టిస్తున్నారు.ఏకంగా యూజిసి నూతన విద్యా విధానాన్ని రాష్ట్రాలకు రుద్దొద్దంటూ న్యాయనిపులైన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి వ్యతిరేకించి ధైర్య సాహసాలను ప్రదర్శించడం తెలంగాణ రాష్ట్రం గొప్పతనం. ఇలాంటి ఆదర్శవంతమైన ఉన్నత విద్య నియమాలు తెలంగాణ రాష్ట్రంలో పకడ్బందీగా అమలవుతుండగా ఇంటర్ విద్య పాఠశాల విద్య నియమాలు ఆంక్షలు దారి తప్పుతున్నాయి. వాటన్నిటిని విద్యా కమిషన్ చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి తీవ్రంగా పరిగణించి శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడి ఆగడాలను సామాన్య ప్రజల నుండి వసూళ్లకు పాల్పడుతున్న అక్రమ ఫీజులను నియంత్రించి తెలంగాణ పాఠశాల ఇంటర్ విద్యను కాపాడాలి.లేదంటే జై భీమ్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలపై వరుస కథనాలతో పోరాటాలకు దిగుతామని జై భీమ్ సంస్థల అధినేత డాక్టర్ బరిగెల శివ హెచ్చరిస్తున్నారు.ఇప్పటికే శ్రీ చైతన్య విద్యాసంస్థలపై ఉన్నత న్యాయస్థానంలో పలురాకాల కేసులు నడుస్తున్నాయని వాటన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని తక్షణమే శ్రీ చైతన్య విద్యాసంస్థలపై స్పెషల్ ట్రైనింగ్ ఫోర్స్ సహాయంతో చర్యలు చేపట్టాలి పాఠశాల విద్యాసంస్థల అధికారులపై నమ్మకం పూర్తిగా పోయిందని దానివల్ల ప్రభుత్వం నిందలు మోయాల్సి వస్తుంది.శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆగడాలను అరికట్టండి తెలంగాణ విద్యార్థులకు తెలంగాణ ప్రజలకు న్యాయం చేయండి.

# మరోసారి వంట నూనె ధరలు పెరగనున్నాయా?



ప్రపంచంలోనే అతిపెద్ద వంట నూనెల దిగుమతిదారు అయిన భారతదేశం దిగుమతి సుంకాన్ని పెంచడం వల్ల స్థానిక ఆయిల్, నూనె గింజల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించి, పామాయిల్, సోయా నూనె, పొద్దుతిరుగుడు నూనెల విదేశీ కొనుగోళ్లను తగ్గించవచ్చు. ఆరు నెలల్లో రెండోసారి వంట నూనెలపై దిగుమతి సుంకం పెరిగే అవకాశం ఉంది. రెండు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఒక మీడియా నివేదికలో ఈ సమాచారం అందించింది. దేశీయ నూనెగింజల ధరల పతనాన్ని ఎదుర్కొంటున్న వేలాది మంది నూనెగింజల రైతులకు సహాయం చేయడమే దీనికి ప్రధాన కారణం. ఈ కారణంగానే భారతదేశం ఆరు నెలల్లోపు రెండవసారి నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచవచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద వంట నూనెల దిగుమతిదారు అయిన భారతదేశం దిగుమతి సుంకాన్ని పెంచడం వల్ల స్థానిక ఆయిల్, నూనె గింజల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించి, పామాయిల్, సోయా నూనె, పొద్దుతిరుగుడు నూనెల విదేశీ కొనుగోళ్లను తగ్గించవచ్చు. సెప్టెంబర్ 2024లో, భారతదేశం ముడి, శుద్ధి చేసిన కూరగాయల నూనెలపై 20 శాతం ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని విధించింది. దీని తరువాత ముడి పామాయిల్, ముడి సోయా నూనె, ముడి పొద్దుతిరుగుడు నూనెపై 27.5 శాతం దిగుమతి సుంకం విధించారు. ఇది గతంలో 5.5 శాతం నుండి పెరిగింది. అయితే మూడు నూనెల శుద్ధి చేసిన గ్రేడ్ ఇప్పుడు 35.75 శాతం దిగుమతి పన్నును ఆకర్షిస్తుంది. సుంకం పెంపు తర్వాత కూడా సోయాబీన్ ధరలు రాష్ట్రం నిర్ణయించిన మద్దతు ధర కంటే 10 శాతం కంటే తక్కువగా ట్రేడవుతున్నాయి. వచ్చే నెలలో కొత్త సీజన్ సరఫరా ప్రారంభమైన తర్వాత శీతాకాలంలో విత్తిన రాప్‌సీడ్ ధరలు మరింత తగ్గుతాయని వ్యాపారులు భావిస్తున్నారు. దేశీయంగా సోయాబీన్ ధరలు 100 కిలోలకు దాదాపు రూ.4,300 (ఽ49.64) గా ఉన్నాయి, ఇది రాష్ట్రం నిర్ణయించిన మద్దతు ధర రూ.4,892 కంటే తక్కువ. నూనెగింజల ధరలు తక్కువగా ఉన్నందున, తినదగిన నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచడం అర్థమేనని, పెంపు యొక్క ఖచ్చితమైన మొత్తాన్ని ఇంకా నిర్ణయించలేదని మొదటి అధికారి తెలిపారు. నూనెగింజల రైతులు ఒత్తిడిలో ఉన్నారని, నూనెగింజల సాగుపై వారి ఆసక్తిని కొనసాగించడానికి వారికి మద్దతు అవసరమని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి మెహతా అన్నారు.

# కొత్త ప్రసార సేవల చట్టానికి సిఫార్సులు




కొత్త ప్రసార సేవల చట్టం కోసం పలు సిఫార్సులను ప్రతిపాదిస్తూ టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023 ప్రకారం ప్రసార సేవలను అందించడం కోసం సర్వీస్ ఆథరైజేషన్ల కోసం దీన్ని ప్రతిపాదించింది. ఐపిటివి సర్వీసులను అందించడానికి ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌లకు కనీస నికర విలువ రూ.100 కోట్లను తొలగించాలని ఇందులో ప్రతిపాదించింది. రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్‌కి సంబంధించిన నిబంధనలు, షరతులు, డిజిటల్ టెక్నాలజీని స్వీకరించడానికి వీలుగా పలు సిపార్సులు చేసింది. టెరెస్ట్రియల్ రేడియో సర్వీస్ కోసం ఫ్రీక్వెన్సీ అసైన్‌మెంట్ కోసం స్పెక్ట్రమ్ వేలం విడిగా జరుగుతుందని ట్రారు పేర్కొంది. ఇప్పటికే ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టాన్ని రద్దు చేసి టెలికమ్యూనికేషన్స్ చట్టం (2023)ను నోటిఫై చేసినట్లు గుర్తు చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టంలోని సెక్షన్ 3 (1)(ఎ) ప్రకారం ప్రసార సేవా అధికారాలు మంజూరు చేయాలని సిఫార్సులలో ప్రతిపాదించింది. ప్రసార సేవల విషయంలో మైగ్రేషన్ కోసం ప్రాసెసింగ్ రుసుము లేదా ప్రవేశ రుసుము అవసరం లేదని పేర్కొంది. సర్వీస్ ప్రొవైడర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, సర్వీస్ ఆథరైజేషన్స్ (జాతీయ భద్రతకు సంబంధించిన కారణాలు మినహా) నిబంధనలు, షరతులకు, సవరణలకు సిఫార్సులు అవసరమని సూచించింది.

# హైదరాబాద్‌లో 24% వార్షిక పెరుగుదల నమోదు

నైట్ ఫ్రాంక్ ఇండియా, తన తాజా అంచనాలో, హైదరాబాద్ ప్రీమియమైజేషన్ ట్రెండ్ కొనసాగుతోందని, పెద్ద నివాస స్థలాలు మరియు మెరుగైన సౌకర్యాలతో కూడిన అధిక-విలువ గృహ అమ్మకాలలో గణనీయమైన పెరుగుదల ఉందని పేర్కొంది. మొత్తం రిజిస్ట్రేషన్లు స్థిరంగా ఉన్నప్పటికీ, నమోదైన గృహాల మొత్తం విలువ సంవత్సరానికి 5% పెరిగింది. హైదరాబాద్ నివాస మార్కెట్ నాలుగు జిల్లాలను - హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి మరియు సంగారెడ్డి - విస్తరించి ఉంది. ప్రాథమిక, ద్వితీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ల నుండి లావాదేవీలను కలిగి ఉంది. రిజిస్ట్రేషన్లలో రూ.50 లక్షల కంటే తక్కువ ధర గల ఆస్తులు ఆధిపత్యం చెలాయించాయి, కానీ ప్రీమియమైజేషన్ వైపు బలమైన మార్పు కనిపించింది, జనవరి 2025లో రూ.1 కోటి మరియు అంతకంటే ఎక్కువ ధర గల ఇళ్ల ధరలు సంవత్సరానికి 12% పెరిగాయి, ఇది అధిక విలువ కలిగిన ఆస్తులకు పెరుగుతున్న ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్‌లో నమోదైన ఆస్తులలో ఎక్కువ భాగం 1,000 నుండి 2,000 చదరపు అడుగుల పరిధిలో కేంద్రీకృతమై ఉన్నాయి, ఇది అన్ని రిజిస్ట్రేషన్లలో 69% వాటా కలిగి ఉంది. జనవరి 2024లో నమోదైన 13%తో పోలిస్తే 2000 చదరపు అడుగుల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్న యూనిట్లు మొత్తం రిజిస్ట్రేషన్లలో 14% వాటా కలిగి ఉన్నాయి.



# వేలానికి రూ.3,900 కోట్ల గో ఫస్ట్ ఆస్తులు

దివాలా తీసిన విమానయాన సంస్థ గో ఫస్ట్ ఇండియా ఆస్తులను వేలం వేయాలని రుణదాతలు నిర్ణయించారు. ఆ సంస్థకు చెందిన ముంబయి మెట్రోపాలిటన్ ఏరియా, థానె తదితర ప్రాంతాల్లోని రూ.3,900 కోట్ల విలువ చేసే భూములను వచ్చే మార్చిలో వేలం వేయనున్నట్లు ప్రకటించాయి. ఈ తనఖా భూములను విక్రయించడం ద్వారా తాము ఇచ్చిన రుణాలను రికవరీ చేసుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాన్సోరియం కలిగిన విత్త సంస్థలు స్పష్టం చేశాయి. వేలం రిజర్వు ధరను రూ.1,782 కోట్లుగా నిర్ణయించాయి. ఇప్పటికే ఈ భూములను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వాధీనం చేసుకుంది, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ తరపున మహారాష్ట్రలోని ఘోడ్‌బందర్ రోడ్ థానేకి ఆనుకుని ఉన్న 94.71 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. వాడియా రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉన్న ఈ స్థలాన్ని 2025 మార్చి 12న ఇ-వేలం వేయనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 ప్రథమార్థంలో రుణాలను రికవరీ చేసుకోగలమని ఆ బ్యాంక్‌లు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.




# ఉబెర్‌లో ఆటో బుక్ చేసుకుంటారా ?

రోజూ ఎంతోమంది ఉబెర్ క్యాబ్ సర్వీసులను వినియోగిస్తుంటారు. ఉబెర్ యాప్ ద్వారా బైక్‌లు, కార్లు, ఆటోలను బుక్ చేసుకుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఉబెర్ వాహన సేవలకు మంచి గుర్తింపు దక్కింది. యావత్ దేశంలోనూ ఉబెర్ బాగానే విస్తరించింది. ఉబెర్ సేవలకు సంబంధించిన ఒక కొత్త అప్‌డేట్ వచ్చింది. ఒకరికి మించి ప్రయాణికులు ఉన్న సందర్భాల్లో ఉబెర్ ఆటో సర్వీసును ఎంచుకోవడం అనేది ఉత్తమమైన ఆప్షన్. ఈ సర్వీసులో మనకు కంఫర్ట్‌తో పాటు డబ్బు ఆదా లభిస్తుంది. ఒకవేళ ఉబెర్‌లో క్యాబ్‌ను బుక్ చేసుకుంటే అంతకంటే డబుల్ ఛార్జీని చెల్లించాల్సి వస్తుంది. ఇప్పటిదాకా ఉబెర్‌లో ఆటోలను బుక్ చేసుకునే వారు డిజిటల్/ఆన్‌లైన్ పేమెంట్ చేసే అవకాశం ఉండేది. ఇక ఆ ఛాన్స్ లేదు. ఎందుకంటే ఫిబ్రవరి 18వ తేదీ నుంచి ఉబెటర్ ఆటోరిక్షాలను బుక్ చేసుకునే వారు తప్పకుండా క్యాష్ పేమెంట్ మాత్రమే చేయాలి. ఆటోరిక్షా డ్రైవరుకు, ప్రయాణికుడికి మధ్య జరిగే లావాదేవీలో ఉబెర్ అస్సలు జోక్యం చేసుకోదు. తమ దగ్గర పేర్లను రిజిస్టర్ చేసుకున్న ఆటో డ్రైవర్లను సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రయాణికులతో కనెక్ట్ చేయడానికి ఉబెర్ పరిమితం కానుంది. ఉబెర్ ప్లాట్‌ఫామ్‌ను వాడుకుంటున్నందుకు ప్రతిగా ఆటో డ్రైవర్లు ఏటా కొంత మొత్తాన్ని ఫీజుగా చెల్లిస్తే సరిపోతుంది. ఆటో డ్రైవర్ల నుంచి కానీ, ప్రయాణికుల నుంచి కానీ కమీషన్‌ను వసూలు చేయదు. ఉబర్ క్రెడిట్స్, ఉబర్‌కు సంబంధించిర ఇతర ప్రమోషనల్ ఆఫర్లు ఈ రైడ్లకు వర్తించవు. ఉబెర్‌లో ఆటోలు బుక్ చేసుకొని, వెంటనే దాన్ని క్యాన్సిల్ చేసుకున్నా ఎలాంటి ఛార్జీలను విధించరు. ఆటోను బుక్ చేసుకునే టైంలో ఉబెర్ ఒక ధరను చూపిస్తుంది. అయితే ఆ ధర విషయంలో ఆటో డ్రైవరుతో ప్రయాణికులు బేరమాడుకోవచ్చు. ఆ ఛార్జీలో హెచ్చుతగ్గులు చేసే స్వేచ్ఛ ఆటో డ్రైవర్లకు ఉంటుంది.

# ములుగు జిల్లాలో అటవీశాఖ చెక్ పోస్ట్ వద్ద ఫాస్టాగ్ ట్రయల్ రన్

ములుగు : ములుగు జిల్లా ఏటూరునాగారం అభయారణ్యంలో ప్రవేశించే వాహనాలకు రుసుం వసూలు చేయడానికి రాష్ట్రంలో మొదటిసారిగా అటవీశాఖ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయనున్న ఫాస్టాగ్ ను శనివారం ట్రయల్ రన్ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ డిఓ రమేష్ యంత్రాల పనితీరును పరిశీలించారు. త్వరలోనే పూర్తిస్థాయిలో వసూళ్లు ప్రారంభిస్తామన్నారు. భారీ వాహనాలకు 200 వరకు చిన్న వాహనాలకు 50 వసూలు చేయనున్నారు. సౌత్ ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రహమాన్ సిబ్బంది తదితరులున్నారు.

# భారతదేశంలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైన ఎలాన్ మస్క్ టెస్లా?

మస్క్ కంపెనీ టెస్లాకు చెందిన ఎలక్ట్రిక్ కార్లు త్వరలో భారత రోడ్లపై పరుగులు తీయడం చూడవచ్చు. వాస్తవాని ౧వంశ్రీఖ ×అష. భారతదేశంలో నియామకాలను ప్రారంభించింది. ఇది కంపెనీ ఇప్పుడు తన మిషన్ ఇండియాలో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు సూచిస్తుంది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఆయన ఎలాన్ మస్క్‌ను కలిశారు. ఇప్పుడు టెస్లా భారత్‌లో నియామకాలను ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. గత సంవత్సరం టెస్లా భారతదేశంలోకి ప్రవేశించడం దాదాపు ఖాయమైనప్పటికీ చివరి క్షణంలో ఎలాన్ మస్క్ తన భారత పర్యటనను రద్దు చేసుకుని చైనా వెళ్ళాడు. అయితే, ఇప్పుడు మస్క్ గతేడాది చేసిన తప్పును ఈసారి కూడా పునరావృతం చేసే అవకాశం లేదు. ఇటీవలి కాలంలో చాలా విషయాలు జరిగాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని మస్క్ భారతదేశంలోకి ప్రవేశం అవసరం. భారతదేశంలో జుఎ కార్లకు డిమాండ్ పెరిగింది., కాబట్టి టెస్లా ఇక్కడ పెద్ద మార్కెట్‌ను పొందవచ్చు. టెస్లా రాకతో భారతదేశ జుఎ మార్కెట్ ఊపందుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనితో పాటు టెస్లాతో ఏదో ఒక విధంగా అనుబంధించబడిన భారతీయ కంపెనీలు కూడా ప్రయోజనం పొందుతాయని అంటున్నారు. సంవర్ధన్ మదర్సన్ ఇంటర్నేషనల్, సోనా దీూెఔ ప్రెసిషన్ ఫోర్జింగ్స్, హిండాల్కో ఇండస్ట్రీస్, సుప్రజిత్ ఇంజనీరింగ్, బాష్ లిమిటెడ్, వరోక్ ఇంజినీరింగ్ భారతదేశంలోని ఎలాన్ మస్క్ కంపెనీకి సరఫరాదారులుగా ఉన్నాయి. వీటితో పాటు గుడ్‌లక్ ఇండియా, సంధార్ టెక్నాలజీస్, ఇండియా, భారత్ ఫోర్జ్ కూడా టెస్లా ఎకో-సిస్టమ్‌లో భాగమే. ఒక నివేదిక ప్రకారం.. టెస్లా భారతదేశం నుండి 1-2 బిలియన్ డాలర్ల విలువైన ఆటో విడిభాగాలను కొనుగోలు చేస్తుంది. ప్రస్తుతం టెస్లా ప్రపంచ ఉత్పత్తిలో సగానికి పైగా చైనాలో ఉంది. అయితే ఇది భారతదేశంలోకి ప్రవేశించిన తర్వాత ఈ సంఖ్య మార్చడానికి అవకాశం ఉంది. టెస్లా కార్లను భారతదేశంలో తయారు చేసి విక్రయించినప్పుడు దానికి సంబంధించిన భారతీయ కంపెనీల వ్యాపారం కూడా పెరుగుతుంది. సహజంగానే ఇటువంటి పరిస్థితిలో లిస్టెడ్ కంపెనీల షేర్లు కూడా పెరగవచ్చు. లాభాలను ఆర్జించే అవకాశం ఉండవచ్చు. గతేడాది టెస్లా భారత్‌లోకి ప్రవేశిస్తుందన్న వార్త రాగానే ఈ కంపెనీల షేర్లు ఒక్కసారిగా దూసుకుపోయాయి. అయితే ఎలాన్ మస్క్ పర్యటనను రద్దు చేసుకున్న తర్వాత షేర్లలో క్షీణత కనిపించింది. కొన్ని మీడియా కథనాల ప్రకారం.. టెస్లా కూడా భారతదేశంలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం కంపెనీ భూమి అన్వేషణలో నిమగ్నమై ఉంది. కంపెనీ మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడులో ఎక్కడైనా ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుతం టెస్లా కేవలం 13 పోస్టుల కోసం మాత్రమే రిక్రూట్‌మెంట్ గురించి మాట్లాడింది, అయితే కంపెనీ భారతదేశంలోకి ప్రవేశిస్తే అది ఖచ్చితంగా పెరుగుతుంది. చాలా మందికి ఉపాధి లభిస్తుంది.



# 74 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన కేరళ

2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్‌లో కేరళ జట్టు తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. కేరళ తొలిసారి రంజీ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించింది. సెమీస్‌లో గుజరాత్‌తో కేరళ తలపడి విజయం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది. రంజీ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్ గుజరాత్, కేరళ మధ్య నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగింది. మ్యాచ్‌లో ఐదో రోజు మొదట గుజరాత్‌ను 455 పరుగులకు ఆలౌట్ చేసిన కేరళ, ఆ తర్వాత మ్యాచ్‌లో 2 పరుగుల ఆధిక్యంతో ఫైనల్‌లో చోటు దక్కించుకుంది. 74 ఏళ్ల రంజీ ట్రోఫీ చరిత్రలో కేరళ జట్టు ఎప్పుడూ ఫైనల్స్‌కు చేరుకోలేదు. కానీ ఇప్పుడు ఆ జట్టు, కేరళ అభిమానుల 74 ఏళ్ల నిరీక్షణ ముగిసింది. గుజరాత్‌ను ఓడించి కేరళ తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కేరళ తొలి ఇన్నింగ్స్‌లో 457 పరుగులు చేసింది. కేరళ తరఫున బ్యాటింగ్ చేస్తున్న సమయంలో మహ్మద్ అజారుద్దీన్ అత్యధికంగా 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కాకుండా కెప్టెన్ సచిన్ బేబీ 69 పరుగులు చేశాడు. కాగా, సల్మాన్ నిజార్ 52 పరుగులు చేశాడు. దీని తర్వాత మ్యాచ్ ఐదో రోజు తొలి ఇన్నింగ్స్‌లో గుజరాత్ జట్టు 455 పరుగులకు ఆలౌటైంది. కేరళ 2 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ ఆధిక్యం ఆధారంగా కేరళ మ్యాచ్‌లో విజయం సాధించింది. గుజరాత్ తరఫున తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగిన ప్రియాంక్ పంచల్ అత్యధిక ఇన్నింగ్స్‌లో 148 పరుగులు చేశాడు. జయమీత్ పటేల్ 79, ఆర్య దేశాయ్ 73 పరుగులు చేశారు. కేరళ నుంచి జలజ్ సక్సేనా, ఆదిత్య సర్వతే అద్భుత బౌలింగ్‌ను ప్రదర్శించారు. ఇద్దరు బౌలర్లు చెరో 4 వికెట్లు తీశారు.



# చేవ తగ్గని షమీ

టీమిండియాలో మహ్మద్ షమిది ప్రత్యేక స్థానం. జహీర్ ఖాన్ తర్వాత ఆ స్థాయి బౌలర్



షమినే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవైపు గాయాలు, మరోవైపు వ్యక్తిగత సమస్యలు వెంటాడినా షమి మాత్రం వెనుదిరిగి చూడలేదు. బరిలోకి దిగిన ప్రతిసారి జట్టును ముందుండి గెలిపించడంలో ఆరితేరాడు. తాజాగా పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా ఐదు వికెట్లను పడగొట్టి తనలో చేవ తగ్గలేదని నిరూపించాడు. ఐసిసి ట్రోఫీల్లో షమికి కళ్లు చెదిరే రికార్డు ఉంది. ఆడిన ప్రతి ఐసిసి టోర్నమెంట్‌లోనూ వికెట్ల పంట పండించడం అలవాటుగా మార్చుకున్నాడు. కిందటి వన్డే ప్రపంచకప్‌లో షమి అసాధారణ బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఒంటిచేత్తో జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆ వరల్డ్‌కప్‌లోనే అత్యధిక వికెట్లను పడగొట్టిన బౌలర్‌గా షమి నిలిచాడు. అయితే వరల్డ్‌కప్ తర్వాత షమి గాయానికి గురయ్యాడు. కాలికి శస్త్ర చికిత్స జరగడంతో దాదాపు ఏడాదికి పైగా ఆటకు దూరం కావాల్సి వచ్చింది. సుదీర్ఘ కాలం పాటు క్రికెట్‌కు దూరంగా ఉండడంతో షమి మళ్లీ పూర్వవైభవం సాధించడం చాలా కష్టంతో కూడుకున్న అంశమని చాలా మంది క్రికెట్ విశ్లేషకులు జోస్యం చెప్పారు. అయితే అందరి అంచనాలను తారుమారు చేస్తూ షమి మళ్లీ గాడిలో పడ్డాడు. తొలుత దేశవాళీ క్రికెట్‌లో సత్తా చాటాడు. రంజీ మ్యాచ్‌లో బెంగాల్ తరఫున బరిలోకి దిగిన మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ రాణించాడు. రంజీల్లో రాణించడంతో షమికి టీమిండియాలో చోటు దక్కింది. టి20లలో షమికి ఎక్కువ ఛాన్స్‌లు రాలేదు. అయితే వన్డే సిరీస్‌లోఎక్కువ అవకాశాలు లభించాయి. దీన్ని తనకు అనుకూలంగా మార్చుకున్నాడు.



# పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లు

రిటైర్డ్ అయిన సచిన్ టెండూల్కర్ పాకిస్తాన్‌పై వన్డేలో అత్యధికంగా 2526 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత క్రికెటర్లలో పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. భారతదేశం- పాకిస్తాన్ మధ్య క్రికెట్ పోటీ ప్రపంచంలోనే అత్యంత ఉత్తేజకరమైన పోటీలలో ఒకటి. ఈ రెండు జట్లు తలపడినప్పుడల్లా ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది అభిమానులు ఈ గొప్ప మ్యాచ్‌ని చూడటానికి ఆసక్తిగా ఉన్నారు. ఫిబ్రవరి 23న ఇద్దరి మధ్య మరో సూపర్‌హిట్ మ్యాచ్ జరగనున్న మరో ఐసిసి టోర్నమెంట్‌లో ఇరు దేశాలు తలపడేందుకు ఆసక్తిగా ఉన్నాయి. పాకిస్థాన్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాళ్లు ఎవరో చూద్దాం. రిటైర్డ్ అయిన సచిన్ టెండూల్కర్ పాకిస్తాన్‌పై వన్డేలో అత్యధికంగా 2526 పరుగులు చేశాడు. ప్రస్తుత భారత క్రికెటర్లలో పాకిస్థాన్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. పాకిస్థాన్‌పై 19 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 51.35 సగటుతో 873 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఎనిమిది అర్ధసెంచరీలు ఉన్నాయి. విరాట్ కోహ్లీ గురించి మాట్లాడుకుంటే.. పాకిస్తాన్‌తో 16 వన్డే మ్యాచ్‌లలో 52.15 అద్భుతమైన సగటుతో 678 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లీ మూడు సెంచరీలు, రెండు అర్ధసెంచరీలు చేశాడు. ఇందులో అతని అత్యధిక స్కోరు 183 పరుగులు. పాకిస్థాన్ గురించి చెప్పాలంటే పాక్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ భారత్‌పై ఎనిమిది మ్యాచ్‌ల్లో 218 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి కేవలం ఒక అర్థ సెంచరీ మాత్రమే వచ్చింది. 50 పరుగులు అతని అత్యధిక స్కోరు. దుబాయ్ గడ్డపై ఇప్పటి వరకు భారత జట్టు ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఇక్కడ ఆడిన 7 వన్డేల్లో భారత్ 6 విజయాలు సాధించగా, ఒక మ్యాచ్ టై అయింది. ఈ మైదానంలో పాకిస్థాన్‌తో రెండు మ్యాచ్‌లు ఆడిన టీమిండియా.. రెండింటిలోనూ విజయం సాధించింది.


# భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌కు ముందు యువరాజ్ సింగ్ భారీ అంచనా!



ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ మధ్య హైవోల్టేజీ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుంది. దీని కోసం ఇరు జట్లు దుబాయ్‌లో ముమ్మరంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఈ టోర్నీలో ఇప్పటి వరకు ఇరు జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. తొలి మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించగా, తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. రేపు జరగబోయే భారత్- పాక్ మ్యాచ్‌కి సంబంధించి టీమిండియా మాజీ వెటరన్ క్రికెటర్ యువరాజ్ సింగ్.. కెప్టెన్ రోహిత్ శర్మ గురించి పెద్ద అంచనా వేసాడు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై ఇరు దేశాల మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. ఇప్పుడు భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ జియో హాట్‌స్టార్ గ్రేటెస్ట్ రివాల్రీ రిటర్న్స్ ఎపిసోడ్‌లో కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ ఫామ్‌లో ఉంటే అతను 60 బంతుల్లో కూడా సెంచరీ సాధించగలడు. ఒక్కసారి రోహిత్ బ్యాట్ మంచి ఫామ్‌లో ఉంటే అతను ఫోర్లతోనే కాకుండా సిక్సర్లతో కూడా ఆటను ముందుకు తీసుకువెళతాడు. రోహిత్ అత్యుత్తమ షార్ట్ బాల్ ప్లేయర్ అని ప్రశంసించాడు. యువరాజ్ ఇంకా మాట్లాడుతూ.. రోహిత్‌కు ఎవరైనా గంటకు 145 నుండి 150 కిమీ వేగంతో బౌలింగ్ చేస్త అతను సులభంగా హుక్ చేయగల సామర్థ్యం కలిగి ఉంటాడు. అతని స్ట్రైక్ రేట్ ఎల్లప్పుడూ 120 నుండి 140 మధ్య ఉంటుంది. అతను ఒంటరిగా మ్యాచ్‌ను గెలిపించగలడు. రోహిత్ శర్మ నెమ్మదిగా ఫామ్‌లోకి వస్తున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత సెంచరీ సాధించాడు. దీని తర్వాత బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ 36 బంతుల్లో 41 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు అభిమానులు పాకిస్తాన్‌పై హిట్‌మ్యాన్ నుండి గొప్ప ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నారు. వన్డే క్రికెట్‌లో పాకిస్థాన్‌పై రోహిత్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు రోహిత్ పాకిస్తాన్‌తో 19 వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో భారత కెప్టెన్ బ్యాటింగ్ చేస్తూ 873 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 సెంచరీలు, 8 అర్ధ సెంచరీలు సాధించాడు.

# మిస్టరీ గర్ల్‌తో శిఖర్ ధావన్.. ఫొటోలు వైరల్!

భారత మాజీ ఆటగాడు, క్రికెట్ ప్రపంచంలో గబ్బర్‌గా పేరుగాంచిన శిఖర్ ధావన్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటాడు. రీళ్లు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తూనే ఉన్నాడు. కాగా, గురువారం భారత్-బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ రెండో మ్యాచ్‌లో అతను మ్యాచ్‌ను ఆస్వాదిస్తూ కనిపించాడు. ఈ సమయంలో ధావన్ ఒక మిస్టరీ అమ్మాయితో స్టాండ్‌లో కూర్చుని కనిపించాడు. వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వాస్తవానికి భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్ సమయంలో శిఖర్ ధావన్‌తో ఒక మిస్టరీ గర్ల్ కనిపించింది. ఇద్దరూ పక్కపక్కనే కూర్చుని మ్యాచ్‌ని ఎంజాయ్ చేస్తున్నారు. ఇప్పుడు, ఆ మిస్టరీ గర్ల్ ఎవరు? అనే ప్రశ్నకు ఎలాంటి సమాచారం లేదు. కానీ ఈ ఫోటో సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనిపై వినియోగదారుల నుండి రకరకాల స్పందనలు కనిపిస్తున్నాయి. శిఖర్ ధావన్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుకుంటే.. శిఖర్ ధావన్- అయేషా అక్టోబర్ 2023లో విడాకులు తీసుకున్నారు. అయితే 2020 నుంచి ఇద్దరూ విడివిడిగా నివసిస్తున్నారు. విడాకుల తర్వాత కొడుకు జోరావర్ కూడా అయేషాతో కలిసి ఆస్ట్రేలియా వెళ్లాడు. తండ్రి కొడుకుల మధ్య దూరం ఉంది. అయితే తన కొడుకుపై తనకున్న ప్రేమను సోషల్ మీడియాలో వ్యక్తపరుస్తూనే ఉన్నాడు ధావన్. భారత మాజీ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ శిఖర్ ధావన్ ఆగస్టు 24, 2024న క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అతను అంతర్జాతీయ, దేశీయ క్రికెట్ రెండింటికీ రిటైర్మెంట్ ప్రకటించాడు. అతని క్రికెట్ కెరీర్ చాలా అద్భుతంగా ఉంది. ధావన్ క్రికెట్ కెరీర్‌లో మొత్తం 269 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 34 టెస్టులు, 137 %ాణ×%లు, 68 %ు%20 మ్యాచ్‌లు ఉన్నాయి. శిఖర్ మూడు ఫార్మాట్లలో కలిపి మొత్తం 10,867 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 55 అర్ధ సెంచరీలు, 24 సెంచరీ ఇన్నింగ్స్‌లు ఆడాడు.



# ఆ విషయంలో సచిన్ కంటే విరాట్‌కే నా ఓటు



టీం ఇండియా డాషింగ్ బ్యాట్స్‌మెన్ వీరేంద్ర సెహ్వాగ్ ఆటతీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రత్యర్థి ఎవరైనా సరే.. సెహ్వాగ్ బ్యాటింగ్‌కి దిగారంటే తొలి బంతి బౌండరీ దాటేసేది. అయితే సెహ్వాగ్‌కు భారత క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ అంటే విపరీతమైన గౌరవం. ఆయనతో కలిసి ఎన్నో మ్యాచ్‌లు ఆడిన సెహ్వాగ్ ఎప్పుడు బెస్ట్ బ్యాట్స్‌మెన్ ఎవరని ప్రశ్నిస్తే.. ముందుగా సచిన్ పేరే చెప్పేవారు. కానీ, ఒక విషయంలో మాత్రం సచిన్ కంటే విరాట్ బెస్ట్ అంటున్నారు సెహ్వాగ్. అదేంటంటే ఛేజింగ్ విషయంలో విరాట్ సచిన్ కంటే బెస్ట్ అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డారు. 'అందరి ఫేవరేట్, నాకు రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. ఆయనతో మైదానంలో నడుస్తుంటే.. సింహంతో నడిచినట్లు ఉండేది. ప్రతి ఒక్కరి చూపు ఆయనపై ఉండటంతో.. నేను ప్రశాంతంగా బ్యాటింగ్ చేసేవాడిని. కానీ, ఛేజింగ్ విషయంలో మాత్రం సచిన్ కంటే విరాట్ కోహ్లీనే బెస్ట్. 2011-12 నుంచి ఇప్పటివరకూ కోహ్లీలో చాలా మార్పు వచ్చింది. అతని ఫిట్‌నెస్, నిలకడ అద్భుతం' అని సెహ్వాగ్ అన్నారు.


# బెంగళూరుకు ముంబయి ఝలక్

మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో ఉత్కంఠ పోరు జరిగింది. చివరి ఓవర్ వరకు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల తేడాతో బెంగళూరుపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 167పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ముంబయి జట్టు 19.5ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ముంబయి జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(50), స్కీవర్ బ్రంట్(42), అమన్‌జ్యోత్ కౌర్(34) కీలకపాత్ర పోషించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు శు భారంభం దక్కలేదు. ఓపెనర్ కెప్టెన్ మంధాన(25), హొడ్జే(9) రఘ్వీ బిస్ట్(1), కనిక అహుజ(3) నిరాశపరిచారు. దీంతో బెంగళూరు జట్టు 57పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఎలైసే పెర్రీ(81), రీచా ఘోష్(28) కలిసి 5వ వికెట్‌కు 50పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో ధాటిగా ఆడే క్రమంలో వారేహామ్(6), కిమ్ గ్రాత్(8) త్వరగా పెవీలియన్‌కు చేరారు. దీంతో బెంగళూరు జట్టు 167పరుగుల గౌరవప్రద స్కోర్ మాత్రమే చేయగల్గింది.



జై భీమ్ POWER OF PEOPLE

## 24న 'కొల్లగొట్టినాదిరో' పాట విడుదల



పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం నుండి తాజాగా సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ప్రోమో విడుదలైంది. ఫిబ్రవరి 24న ఈ పాట విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్‌పై నైట్ ఎఫెక్ట్స్‌లో ఈ పాటని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ప్రోమోలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ కూడా కనిపిస్తున్నారు. ఈ పాటను చంద్రబోస్ రాశారు. ఎం.ఎం. కీరవాణి స్వరపర్చారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు కొంత భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. మిగిలిన భాగం ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ పూర్తిచేశారు. నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒకటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.


## గంగూలీ బయోపిక్‌లో రాజ్‌కుమార్ రావ్



టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ అధ్యక్షులు సౌరబ్ గంగూలీ బయోపిక్ త్వరలో వెండితెరపైకి రానుంది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. తన పాత్రలో కనిపించనున్న నటుడు ఎవరో కూడా ఆయన రివీల్ చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మీడియాతో మాట్లాడిన గంగూలీ పలు విషయాలను పంచుకున్నారు. బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్‌రావ్ నటిస్తున్నారని తెలిపారు. ఆయన షెడ్యూల్స్ బిజీగా ఉండటం వల్ల సరైన తేదీలు ఇంకా సెట్ కాలేదన్నారు. ఈ సినిమా థియేటర్లలోకి రావాలంటే మరో ఏడాది పడుతుందని వివరించారు. గంగూలి బయోపిక్ గురించి చాలారోజులుగా ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీమిండియా మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్లలో సౌరభ్ గంగూలీ పేరు తప్పక చరిత్రలో ఉంటుంది. ఇండియా తరపున 113 టెస్టులు, 311 వన్డేలలో రాణించిన ఆయన అన్ని విభాగాల్లో కలిపి 18,575 రన్స్‌చేశారు. ఆయన కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. ఇప్పుడు వాటిని వెండితెరపై ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వాని చూపించనున్నారు.

## థ్రిల్ చేసే 'లెవెన్'

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఎఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏక కాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి 'ఇక్కడ రా..' సాంగ్‌ని రిలీజ్ చేశారు. డి. ఇమ్మాన్ ఈ సాంగ్‌ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచీగా ఉన్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్‌లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టు కున్నాయి. 'సిల నెరంగళిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమాండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'ఇదొక రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్. ఇప్పటివరకు ఎవ్వరూ చూపించని ఓ సరికొత్త పాయింట్‌తో ఈ సినిమా ఉంటుంది.





## కలర్‌ఫుల్‌గా 'సొమ్మసిల్లి పోతున్నావే..

'సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన చిత్రం 'మజాకా'. త్రినాథరావు నక్కిన దర్శకుడు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్‌లపై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. శుక్రవారం మేకర్స్ ఈచిత్రంలోని ఫోక్ సాంగ్ 'సోమ్మసిల్లి పోతున్నావే..'ని రిలీజ్ చేశారు. ప్రైవేట్ ఆల్బమ్ ద్వారా విశేష ప్రజాదరణ పొందిన 'సొమ్మసిల్లి పోతున్నావే..' పాటను ఇప్పుడు న్యూ జనరేషన్ శ్రోతలను అలరించడానికి రీ-ఇన్వెంట్ చేశారు. ఇప్పటికే అద్భుతమైన విజయాన్ని సాధించిన ఈ జానపద పాటకు కొత్త ట్విస్ట్ ఇస్తూ హై ఎనర్జీ చార్మ్‌ని తిరిగి పరిచయం చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్, మోడరన్ బీట్‌లను సాంప్రదాయ జానపద సౌండ్స్ బ్లెండ్ సి, ప్రేక్షకులను అలరిస్తుంది. పవర్ ఫుల్ రీమిక్స్ ఎనర్జీని పెంచుతుంది. రాము రాథోడ్, ప్రసన్న కుమార్ బెజవాడ రాసిన ఈ పాట సాహిత్యం రస్టిక్ పదాలతో ఆకట్టుకుంది. రేవంత్ హై ఎనర్జీ వోకల్స్ పాటను మరింత ఎగ్జైటింగ్‌గా మార్చాయి. సాంగ్ అందరూ పాడుకునే చార్ట్ బస్టర్‌గా నిలిచింది. సందీప్ కిషన్, రీతు వర్మ సాంప్రదాయ దుస్తులలో అద్భుతంగా కనిపించారు. విజువల్స్ కలర్‌ఫుల్‌గా ఉన్నాయి. మోయిన్ మాస్టర్ కొరియోగ్రఫీతో డైనమిక్ డ్యాన్స్ మూవ్‌లు పాటకు పర్ఫెక్ట్‌గా యాప్ట్ అయ్యాయి. మహా శివరాత్రి సందర్భంగా ఈ నెల 26న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

## 'భైరవం' థీమ్ సాంగ్ రిలీజ్



అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'భైరవం'మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది అని మేకర్స్ తెలిపారు. విజరు కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. శుక్రవారం మేకర్స్ 'భైరవం' థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. ఆలయం ముందు చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట 'భైరవం' పై అంచనాలను మరింత పెంచింది. సమ్మర్ స్పెషల్‌గా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## అదిరిపోయే డ్యాన్స్ సాంగ్

విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా ఎన్ఐకె స్టూడియోస్ ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ 'నాగబంధం'. ఈ సినిమా భారీ సెట్‌లో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్యమీనన్‌పై గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు. మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయి.

